షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక








సంపుటి : 1 సంచిక : 263 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 4 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 263 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 4 August 2024 PAGES : 8 PRICE : 5/-



## ప్రపంచ ఆహార భద్రతకు భారత్ కృషి చేస్తోంది

- సమగ్ర వ్యవసాయ విధానంపై 2024-25 కేంద్ర బడ్జెట్‌లో ఫోకస్
- గతంలో అప్పుడే భారత్ స్వతంత్ర్యాన్ని సాధించింది
- ఆ సమయంలో దేశం వ్యవసాయ, ఆహార భద్రత సవాళ్లను ఎదుర్కొన్నది
- ఇప్పుడు భారత్ ఆహార మిగులు దేశంగా మారింది
- పాలు, పప్పు దినుసులు, మసాలాలు ఉత్పత్తి చేయడంలో భారత్ నెంబర్‌వన్‌గా ఉంది
- ఓ దశలో భారత ఆహార భద్రత విషయంలో ప్రపంచం ఆందోళన చెందినది



## కేరళ ప్రభుత్వానికి కర్ణాటక ఆపన్న హస్తం

- వయనాడ్ బాధితులకు 100 ఇళ్లు నిర్మించిస్తామని ప్రకటన
- ఇప్పటికే పలువురు సినీ తారలు, రాజకీయ నేతల కేరళ సీఎం డిజాస్టర్ రిలీఫ్ ఫండ్ కు విరాళాలు
- బాధితులకు ఇళ్లు నిర్మించి ఇస్తామని కేరళ సీఎంకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హామీ





## త్వరలో కొత్త చట్టం

- మంత్రి అచ్చెన్నాయుడు షాకింగ్ కామెంట్స్
- రాష్ట్రంలో ప్రతి కౌలు రైతుకు న్యాయం జరగాలి
- కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి రుణాలు ఇస్తాం
- నేటి నుంచే వ్యవస్థలో మార్పు రావాలి.. లోపాలు సరిదిద్దాలి

**విజయవాడ**

సహకార వ్యవస్థలో ఈ–కేవైసీ అమలు చేసి పారదర్శకంగా సేవలు అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఆప్కాబ్ రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొని పలు కీలక అంశాలపై చర్చించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన కౌలు రైతు చట్టం రద్దు చేసి.. త్వరలో కొత్త చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి కౌలు రైతుకు న్యాయం జరగాలని తెలిపారు. కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి రుణాలు ఇస్తామని అన్నారు. నేటి నుంచే - మిగతా3లో

# వినతులు ఎన్ని ఉన్నా.. పరిష్కారమే లక్ష్యం!



- ఆ అధికారులను వదిలిపెట్టను..
- ఏపీ సీఎం చంద్రబాబు వార్నింగ్
- రికార్డులు తారుమారు చేశారు..
- ప్రతీ మండలంలోనూ భూకుంభకోణం ఎదురుచూస్తోంది
- బాధితుల నుంచి స్వీకరించిన వినతులన్నింటిని పరిష్కరించడమే మా లక్ష్యం
- రెవెన్యూ సంబంధిత సమస్యలపైనే అధికంగా ఫిర్యాదులు అందాయి
- ప్రతీ మండలంలోనూ ఓ భూ కుంభకోణం వెలుగు చూస్తోంది
- రికార్డులు కూడా తారుమారు చేశారు
- రీ సర్వే అస్తవ్యస్తంగా జరగటం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు

**అమరావతి**

వినతులు ఎన్ని ఉన్నా.. అన్నిటి పరిష్కారమే లక్ష్యంగా పెట్టుకున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు చిట్ చాట్ చేశారు. గత 5 ఏళ్ల కాలంలో జరిగిన రెవెన్యూ సంబంధిత సమస్యలపైనే ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. రెవెన్యూ సమస్యలకు కారణమై, అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. ప్రతీ మండలంలోనూ ఓ భూ కుంభకోణం వెలుగు చూస్తోందన్నారు. రికార్డులు కూడా తారుమారు చేశారన్నారు. రీ సర్వే అస్తవ్యస్తంగా జరగటం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని చంద్రబాబు వెల్లడించారు. ప్రతీ జిల్లాలో కూడా రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులు స్వీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. - మిగతా3లో




## టెలికాం సంస్థలకు ట్రాయ్ కొత్త నిబంధనలు..

- ఇకపై వినియోగదారులకు పరిహారం!
- కంపెనీలకు కనీస అపరాధ రుసుమును రూ.50,000 నుంచి రూ.1 లక్షకు పెంచిన ట్రాయ్
- నిబంధనల ఉల్లంఘనల గ్రేడ్లను బట్టి రూ.1 లక్ష, రూ.2 లక్షలు, రూ.5 లక్షలు, రూ.10 లక్షల మేర ఫైన్
- ఆరు నెలల తర్వాత అమల్లోకి ట్రాయ్ కొత్త నిబంధనలు

# గెలిచేదెవరు?

## వైసీపీలో లోకల్.. నాన్ లోకల్ వార్..



**విశాఖపట్టణం**

విశాఖపట్టణం వైసీపీలో లోకల్, నాన్ లోకల్ వార్ మొదలైందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయనగరం జిల్లాకు చెందిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పేరును ప్రకటించడంతో.. ఆ పార్టీలో లోకల్.. నార్ లోకల్ వార్ చర్చ మొదలైందట. పైకి అధినేత నిర్ణయంపై సంతృప్తితో ఉన్నామని ప్రకటిస్తున్నా.. లోలోపల మాత్రం విశాఖ జిల్లా నేతలు తమకు అన్యాయం జరుగుతుందంటూ రగిలిపోతున్నారట. ఉమ్మడి విశాఖ జిల్లాలో గత ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా పోటీచేసిన చాలామంది సీనియర్ నాయకులు ఓడిపోవడంతో ఎమ్మెల్సీ స్థానంపై ఆశలు పెట్టుకున్నారు. గతంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఓడిపోయిన కోలా గురువులు ఎమ్మెల్సీ టికెట్‌ను ఆశించారు. కానీ పక్క జిల్లాకు చెందిన నాయకుడిని అభ్యర్థిగా ప్రకటించడంతో కక్కలేక.. మింగలేక అన్నట్టుగా జిల్లాలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఉన్నారట. పొరుగు జిల్లాకు చెందిన నాయకుడిని తీసుకువచ్చి ఇక్కడ పోటీకి దింపడంపై సొంత పార్టీ నేతలే అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అధినేత నిర్ణయానికి ఎదురుచెప్పలేక కొందరు నేతలు లోలోపల మదనపడుతున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీగా ఉన్న వంశీ కృష్ణ శ్రీనివాస్ జనసేనలో చేరడంతో ఆయనపై అనర్హత వేటుపడింది. వంశీ కృష్ణ శ్రీనివాస్ జనసేన నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి గెలిచారు. - మిగతా3లో



## మరోసారి బెంగళూరు వెళ్లిన జగన్

- మంగళవారమే బెంగళూరు నుంచి వచ్చిన జగన్
- ఐదు రోజుల వ్యవధిలో తిరిగి బెంగళూరుకు వైసీపీ అధినేత
- ఈ నెల 5న లేదా 6న తాడేపల్లికి రానున్న జగన్

## కిడ్నాప్ ఘటనపై మరోసారి విచారణ జరపాలి

- విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ
- గతంలో విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబసభ్యుల కిడ్నాప్
- ప్రధాన నిందితుడిగా ఉన్న హేమంత్
- మాజీ ఎంపీ ఎంవీవీ చుట్టూ ఉచ్చు బిగుస్తోందంటూ పత్రికల్లో కథనాలు



**విశాఖ**

గతంలో విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబ సభ్యులను వారి సొంత ఇంట్లోనే కిడ్నాపర్లు బంధించడం తెలిసిందే. ఎంపీ కుమారుడ్ని, కుటుంబ ఆడిటర్ ను హింసించిన దుండగులు కోటి రూపాయలకు పైగా రాబట్టుకున్నారు. హేమంత్ అనే రౌడీషీటర్ ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. హేమంత్ తో మాజీ ఎంపీ ఎంవీవీకి లావాదేవీలు ఉన్నాయని కూడా అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే ఇవాళ పలు దినపత్రికల్లో కథనాలు ప్రచురించారు. మాజీ ఎంపీ ఎంవీవీ బంధువు ఒకరు హేమంత్ కు ఖరీదైన గిఫ్ట్ లు ఇవ్వడం వెనుకున్న కథ ఏంటి? దానిపై సమగ్ర విచారణ జరగాల్సి ఉంది అని ఓ కథనంలో పేర్కొన్నారు. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం ఉండగా, ఈ కిడ్నాప్ వ్యవహారంలో పోలీసులు పూర్తి వివరాలు బయటపెట్టలేదని - మిగతా3లో

# వినతులు ఎన్ని ఉన్నా.. పరిష్కారమే లక్ష్యం!

-మొదటిపేజీ తరువాయి

రెవెన్యూశాఖను ఎంత దారుణంగా నిర్వీర్యం చేశారో మదనపల్లి ఘటనే ఓ ఉదాహరణ అని చంద్రబాబు తెలిపారు. 100 రోజుల్లో దెబ్బతిన్న వ్యవస్థలన్నీ గాడిలో పెడతామన్నారు. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేస్తామన్నారు. వినతులు ఎక్కువ తీసుకోవటంతో పాటు ఎక్కువ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతీ ఒక్కరి సమస్యా సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. వచ్చిన వినతులన్నీ శాఖల వారీగా విభజించి నిర్ధిష్ట కాలపరిమితి లోపు వాటి పరిష్కారమయ్యేలా కార్యాచరణ రూపొందించుకున్నామని చంద్రబాబు తెలిపారు. ఉద్యోగులు కూడా పెద్ద ఎత్తున సమస్యలతో వస్తున్నారన్నారు.

రెవెన్యూ సంబంధిత సమస్యలపైనే అధికంగా ఫిర్యాదులు అందాయని తెలిపారు. రెవెన్యూ సమస్యలకు కారణమైన అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు ఉంటాయని తెలిపారు. రికార్డులు తారుమారు చేశార్న సీఎం.. ప్రతీ మండలంలోనూ భూకుంభకోణం జరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రెవెన్యూ శాఖను నిర్వీర్యం చేశారని ఏపీ సీఎం చంద్రబాబు ఆరోపించారు. మదనపల్లె ఘటనే రెవెన్యూ శాఖ నిర్వీర్యానికి ఉదాహరణ అని తెలిపారు. నిర్వీర్యమైన



వ్యవస్థలను 100 రోజుల్లో గాడిన పెడతామని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. రెవెన్యూ సంబంధిత సమస్యలపైనే అధికంగా ఫిర్యాదులు అందాయని తెలిపారు. వినతులు అన్నింటినీ పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి మండలంలోనూ ఓ భూకుంభకోణం వెలుగు చూస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. రికార్డులను కూడా తారుమారు చేశారని పేర్కొన్నారు. రీసర్వే అస్తవ్యస్తంగా జరగడం వల్లే ప్రజలకు ఇబ్బందులు తప్పటం లేదని స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రాధాన్యమిస్తామని చంద్రబాబు తెలిపారు.

రెవెన్యూ సమస్యలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడిన అధికారులను వదిలేది లేదని హెచ్చరించారు. భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు తెలిపారు. సమస్యలను విభాగాల వారీగా విభజించి పరిష్కరిస్తామని చెప్పారు. వినతులు ఇచ్చేందుకు అమరావతి రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. నియోజకవర్గాలు, జిల్లాల్లో ఫిర్యాదులు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. తన పర్యటనల వల్ల ఎవరూ ఇబ్బంది పడకుండా మార్పులు తెస్తామని అన్నారు

కార్యకర్తల సమస్యలు, ప్రజా సమస్యలు, ఉద్యోగ సమస్యలు ఇలా వేటికవి విభజించి పరిష్కరిస్తామని చంద్రబాబు తెలిపారు. ప్రజలు దూర ప్రయాణాలు చేసి అమరావతి వరకూ రాకుండా జిల్లాల వారీగా మంత్రులు, నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు వినతులు తీసుకునేలా యంత్రాంగం రూపొందిస్తున్నామన్నారు. జిల్లాల్లో నా పర్యటనల సందర్భంగా ఎవ్వరూ ఇబ్బంది పడకుండా పోలీసు వ్యవస్థలోనూ మార్పులు తెస్తామన్నారు. పోలీసు వ్యవస్థ సంయమనం పాటిస్తూ ప్రజా పోలీసింగ్ చేసే వ్యవస్థగా మారుస్తామన్నారు. వర్షాలు పడి ప్రాజెక్టులు కూడా నిండటంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. శాఖల వారీ సమీక్షలు సత్ఫలితాలనిస్తున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు.

# బీమా విధానంలోకి ఆరోగ్యశ్రీ వైద్య సేవలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్య శ్రీ పథకానికి కొత్త ప్రభుత్వం మంగళం పాడుతున్నట్లే కనిపిస్తుంది. ప్రయివేటు, కార్పొరేట్ ఆసుపత్రులకు వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి రావడంతో ప్రభుత్వం కొత్త మార్గం ఎంచుకునే దిశలో ప్రయత్నాన్ని ప్రారంభించింది. అసలే ఖజానా ఖాళీగా ఉందని చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసేది ఎలా? అని ప్రజలనే ఆయన ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా దారుణమైన పరిస్థితులు ఎదుర్కోనాల్సి వస్తుందని ఆయన ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే అనేక హామీలను అమలు పర్చకుండా కొంత కాలయాపన చేసేందుకు ప్రయత్నిస్తున్నారు... ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎప్పటి నుంచి అమలు చేస్తారో క్లారిటీ లేదు. అలాగే తల్లికి వందనం ఈ ఏడాది ఇక లేనట్లే. వచ్చే ఏడాది నుంచి అమలు చేస్తామని నారా లోకేష్ శాసనమండలిలో ప్రకటించడంతో దానిపై కొంత క్లారిటీ వచ్చింది. ఇక మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు కూడా ఎప్పటి నుంచి పంపిణీ చేస్తారన్నది ఇంత వరకూ నిర్ణయించలేదు. ఇక పద్దెనిమిదేళ్లు దాటిన మహిళలకు పదిహేను వందల రూపాయల నగదును ఇచ్చే పథకాన్ని అమలుచేస్తారో? లేదో కూడా తెలియదు. యాభై ఏళ్లకే బీసీలకు పింఛను ఇస్తామన్న హామీ కూడా ఇప్పట్లో అమలు పర్చేందుకు అవకాశాలు ఎంత మాత్రం కనిపించడం లేదు.. ప్రస్తుతానికి వృద్ధులకు నాలుగువేల రూపాయలు, వికలాంగులకు ఆరువేల రూపాయల పింఛను మాత్రం ఇస్తున్నారు. దీంతో పాటు ఆగస్టు 15వ తేదీ నాటికి అన్నా క్యాంటిన్లు ప్రారంభిస్తామని తెలిపారు. అంతే తప్ప మరే హామీని అమలు పర్చేందుకు కాసులు లేవన్నది అధికార వర్గాల నుంచి వినిపిస్తున్న మాట. ఎన్నికల సందర్భంలో చంద్రబాబు ఇచ్చిన ఒక్క హామీని అమలు చేసినా ఖజానాపై



భారం పడుతుందని, అది ఇబ్బందికరంగా మారుతుందన్న ఆందోళన అధికార పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతుంది. దీంతో ప్రజలను పరిస్థితిని అర్థం చేసుకోవాలని పార్టీ నేతలు కోరుతున్నారు. సంక్షేమ పథకాలను అమలు పరిస్తే అభివృద్ధి పనులు పడకేస్తాయి. తిరిగి జగన్ ప్రభుత్వం మాదిరిగానే విమర్శలు ఎదుర్కోనాల్సి వస్తుందన్న భయం వారిలో కనిపిస్తుంది. ఇప్పుడు తాజాగా ఆరోగ్య శ్రీ పథకానికి కూడా మంగళం పాడే పరిస్థితి వచ్చింది. ఆరోగ్య శ్రీ సేవలు బీమా విధానంలోకి మార్చేలా ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. ఈ విధానం వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గుతుందని భావిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈఓ లక్ష్మి సచివాలయంలో ప్రభుత్వ, ప్రైవేట్ బీమా సంస్థల ప్రతినిధులతో సమావేశమై ప్రభుత్వ ఉద్దేశాన్ని వివరించారు. వీరి అభిప్రాయాన్ని సేకరించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేయనున్నారు. గత ప్రభుత్వ హయాంలో పెద్దయెత్తున బకాయిలను కార్పొరేట్ ఆసుపత్రులకు పెండింగ్ లో పెట్టారంటున్నారు. కానీ వైసీపీ మాత్రం ఆరోగ్య శ్రీని ఎత్తివేసే కుట్ర జరుగుతుందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. మరి చివరకు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది

# ప్రారంభమైన రాజకీయ వివాదం

**విజయవాడ :** షెడ్యూల్డ్, తెగల వర్గాల వర్గీకరణ వివాదం దశాబ్దాలుగా ఉంది. ఎస్సీలుగా గుర్తింపు పొందిన వారిలో కొన్ని ఆధిపత్య కులాలకే అవకాశాలు దక్కుతున్నాయని ఇతరులకు దక్కడం లేదన్న అభిప్రాయం ఎస్సీల్లోనే ఉంది. మన రాష్ట్రానికి సంబంధించినంత వరకూ మాలలు, మాదిగల్ని ఎస్సీ జాబితాలో చేర్చారు. మరికొన్ని కులాలు, ఉపకులాలు ఉన్నాయి. కానీ ప్రధానంగా మాలలు ఎక్కువ అవకాశాలు పొందుతున్నారని మాదిగ సామాజికవర్గం వారు వర్గీకరణ కోసం పోరాడారు. జనాభాలో మాదిగలు ఎక్కువగా ఉన్నా మాలలకే ఎక్కువ అవకాశాలు వస్తున్నాయన్న భావనతో మంద కృష్ణ మాదిగ ఉద్యమం ప్రారంభించారు. అది దశాబ్దాలుగా కొనసాగుతోంది. రాజకీయ పార్టీలు ఎక్కువగా వర్గీకరణకు కట్టుబడి ఉన్నాయని చెబుతూ డబుల్ గేమ్ ఆడుతూ రావడంతో అది వివాదాస్పదమయింది. గతంలో సుప్రీంకోర్టు కూడా వర్గీకరణ కుదరదని స్పష్టం చేసింది. కానీ ఇప్పుడు సుప్రీంకోర్టు రాష్ట్రాలకు అధికారం ఇస్తూ తీర్పు చెప్పింది. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుతో.. అన్ని రాష్ట్రాలకు అధికారాలు దఖలు పడినట్లే. ఇప్పుడు రాష్ట్రాలు వర్గీకరణ చేయాల్సి ఉంటుంది. అయితే ఇది అంత తేలిక కాదు. ఎందుకంటే వర్గీకరణకు వ్యతిరేకంగా కొన్ని కులాలు, అలాగే.. ఏబీసీడీలుగా వర్గీకరించే విషయంలో మరికొన్ని కులాలు తమ వాదన గట్టిగా వినిపించే అవకాశాలు ఉన్నాయి. రాజకీయ పార్టీలు ఇలాంటి వాతావరణాన్ని తమకు అనుకూలంగా మల్చుకునే ప్రయత్నం చేస్తాయనడంలో సందేహం లేదు. మాజీ ఎంపీ హర్షకుమార్ అసలు సుప్రీంకోర్టుకు ఎస్సీ వర్గీకరణ గురించి తీర్పు చెప్పే అధికారం లేదని తేల్చి చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పును అంగీకరించే ప్రశ్నే లేదని మాలలతో కలిసి ఉద్యమం చేస్తామని చెప్పారు. ఒక వేళ ఇతర వర్గాలు కలసి వచ్చి వర్గీకరణ కసరత్తు ప్రారంభించినా.. తాము అత్యంత వెనుబడిన వర్గమని ప్రతి ఎస్సీ కులం వాదిస్తుంది. అందరూ ఏ కేటగిరీలోనే ఉండాలనుకుంటారు. వీరందర్నీ సముదాయించి.. వర్గీకరణ చేయడం కత్తి మీద సామె. ఎస్సీ కేటగిరి కింద మొత్తం 59 వరకూ కులాలను గుర్తించారు. అయితే మాల, మాదిగ వర్గాలకు చెందిన వారే ఇందులో 70 శాతం వరకూ ఉంటారు. ఇతర కులాలకు చెందిన వారి సంఖ్య ముప్పై శాతం వరకూ ఉండొచ్చు. అయితే అవకాశాలు మాత్రం ఎక్కువగా మాల వర్గానికే వెళ్తున్నాయని మాదిగలతో పాటు ఇతర కులాల భావనం. మాలలు ఆర్థికంగా, విద్యాపరంగా కొంత అభివృద్ధి చెందారని కానీ ఇతర కులాలు అవకాశాలు అంది పుచ్చుకోవడంలో విఫలమయ్యారన్న కారణంతో మందకృష్ణ మాదిగ వర్గీకరణ పోరాటాన్ని ప్రారంభించారు. రాజకీయంగా ప్రభావితం చేసే స్థాయికి ఉద్యమం చేరడంతో రెండో సారి సీఎం అయిన తర్వాత చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ అమలు చేశారు. 2000–2004 వరకు అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ ను అమలు చేసింది. వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆవిర్భవించింది. అప్పట్లో కాంగ్రెస్ నేతలు ఈ మాలమహానాడును ప్రోత్సహించడంలో ఎస్సీల్లో స్పష్టమైన చీలిక వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యాయపరమైన చిక్కుల్లో పడి ఆచరణ ఆగిపోయింది. మళ్లీ ఇప్పటికి అమల్లోకి తెచ్చే అవకాశాన్ని సుప్రీంకోర్టు కల్పించింది. ఎస్సీ వర్గీకరణను రాజకీయంగా వాడుకునేందుకు పార్టీలు తొందరపడితే రాజకీయంగా నష్టం సంభవించే అవకాశాలు ఉన్నారు. సుప్రీంకోర్టులో తీర్పు రాగానే.. ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా మార్పులు చేస్తామని వెంటనే వర్గీకరణ చేస్తామన తెలంగాణ సీఎం రేవంత్ ప్రకటించారు. టీడీపీ అధినేత చంద్రబాబు జనాభా దామాషా ప్రకారం అందరికీ అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. చంద్రబాబునాయు?డు సీఎంగా ఉన్నప్పుడు చేసిన వర్గీకరణను ఇప్పుడు అమలు చేయలేరు. మారిన సామాజిక పరిస్థితులతో మరోసారి ఎస్సీ కులాలను నాలుగు విభాగాల కింద వర్గీకరించాల్సి ఉంటుంది. ఇందులో ఇతర పార్టీలు ఖచ్చితంగా రాజకీయం చేస్తాయి. అందులో సందేహం ఉండదు. మెజార్టీని ఆకట్టుకునే క్రమంలో .. ఇతర వర్గాలను నిర్లక్ష్యం చేస్తే.. మొదటికే మోసం వస్తుంది. రిజర్వేషన్లు, వర్గీకరణలతో రాజకీయం రెండు వైపులా పదునున్న కత్తిలాంటిదే. ఇప్పుడు ఇలాంటి అంశంతో .. అధికార పార్టీలు రాజకీయం చేయాలనుకుంటున్నాయి. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే.. ఎస్సీ వర్గీకరణ అనే అంశానికి సుప్రీంకోర్టు తీర్పుతో ముగింపు పడలేదు. అసలు ప్రారంభం అయిందని అనుకోవచ్చు.

# 6 నెలల్లో రూ. 670 కోట్లు

**తిరుమల :** తిరుమలేశుడి ఆదాయం అంతకంతకు పెరుగుతోంది. ఈ ఏడాది మొదటి 6 నెలల్లో రూ. 670 కోట్లకు చేరిన తిరుమల వెంకన్న ఆదాయం జూలై నెలలో మరో రూ 125.35 కోట్లు జమైంది. ఈ మధ్యకాలంలో ఘననీయంగా పెరిగిన భక్తుల రద్దీకి తగ్గట్టుగానే హుండీ ఆదాయం కూడా రికార్డులు బద్దలు కొడుతోంది. వెంకన్నకు కానుకలు సమర్పించే భక్తకోటి తిరుమలేశుడి ఆస్తుల విలువను కూడా అమాంతంగా పెంచుతోంది. వెలకట్టలేని బంగారు ఆభరణాలు వెంకన్న సొంతం కాగా ఈ ఏడాది మొదటి 6 నెలల హుండీ ఆదాయం రూ. 670.21 కోట్లుగా శ్రీవారి ఖాతాకు జమైంది. జనవరిలో రూ 116.46 కోట్లు, ఫిబ్రవరిలో రూ 111.71 కోట్లు, మార్చి నెలలో రూ 118.49 కోట్లు, ఏప్రిల్ నెలలో రూ 101. 63 కోట్లు, మే నెలలో రూ 108.28 కోట్లు, జూన్ నెలలో రూ 113.64 కోట్లు హుండీ కానుకలుగా శ్రీవారి ఆదాయం ఖాతాకు చేరింది. ఇక జులై మాసంలో శ్రీవారికి మరో రూ.125.35 కోట్ల హుండీ ఆదాయం దక్కింది.ఈ ఏడాది ముగిసిన ఏడు మాసాల్లో అత్యధిక హుండీ ఆదాయం జులై మాసంలోనే లభించడం విశేషం. 2022 మార్చి నెల నుంచి వరుసగా గత 29 మాసాలుగా శ్రీవారి హుండీ ఆదాయం రూ.100 కోట్లకు పైగానే ఉంటోంది. కొన్ని మాసాల్లో రూ.125 కోట్లకు పైగా హుండీ ఆదాయం వచ్చింది. ఇప్పుడు జులై మాసంలోనూ హుండీ ఆదాయం రూ.125 కోట్లకు పైగా వచ్చింది.

2024లో నెల వారీగా హుండీ ఆదాయం వివరాలు..

## మరోసారి బెంగళూరు వెళ్లిన జగన్

వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ శుక్రవారం బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు. దాదాపు నలభై రోజుల వ్యవధిలో ఆయన బెంగళూరుకు వెళ్లడం ఇది నాలుగోసారి. మాజీ సీఎం గత మంగళవారం బెంగళూరు నుంచి తిరిగి వచ్చారు. ఐదు రోజుల వ్యవధిలో తిరిగి వెళ్లారు. ఈ నెల 5న లేదా 6న ఆయన తాడేపల్లికి తిరిగి రానున్నారని సమాచారం. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ బెంగళూరులో ఎక్కువగా ఉంటున్నారు. ఇటీవల ఢిల్లీలో ధర్నాకు హాజరయ్యారు. ఇప్పటివరకూ రెండుసార్లు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనూ తొలిరోజు మాత్రం హాజరై తిరిగి వెళ్లిపోయారు.

## కిడ్నాప్ ఘటనపై మరోసారి విచారణ జరపాలి

-మొదటిపేజీ తరువాయి

కూడా ఆ కథనంలో వివరించారు. తనపై ఇవాళ వచ్చిన కథనం పట్ల వైసీపీ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ మండిపడ్డారు. తన కుటుంబాన్ని కిడ్నాప్ చేసిన ఘటనపై మరోసారి విచారణ జరపాలని కోరుతున్నానని డిమాండ్ చేశారు. హేమంత్ సంతకం లేని ఒక ఉత్తరాన్ని బయటికి తీసుకువచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. హేమంత్ కు ఖరీదైన వాహనాలు, విల్లాలను తాను కానుకగా ఇస్తే, అవి ఎక్కడున్నాయో చూపించాలని సవాల్ విసిరారు. హేమంత్ తో తనకు లావాదేవీలు ఉన్నాయని, తాను అతడితో సెటిల్మెంట్లు చేయించానని ఇష్టం వచ్చినట్టు రాశారని వెల్లడించారు. మా ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో కక్షగట్టి డబ్బుల కోసం నా కుటుంబాన్ని కిడ్నాప్ చేశాడని ప్రచారం చేశారని తెలిపారు. “వాస్తవాలేంటో మాకు తెలుసు. ఎందుకంటే ఆ రోజున కిడ్నాప్ ఘటనతో బాధపడింది మేమే. ఆ బాధ ఏంటో మా భార్యకు తెలుసు, మా కుమారుడికి తెలుసు, మా స్నేహితుడు జీవీ (ఆడిటర్) గారికి తెలుసు. దాదాపు వాళ్లు కిడ్నాపర్ల చేతిలో చచ్చి బతికి వచ్చారు. సరే... అయిందేదో అయిపోయింది అనుకున్నాం. కానీ ఇప్పుడు కొత్తగా విచారణ చేసి దీని వెనుక కారణాలేంటో బయటికి తీయాలని మళ్లీ మొదలుపెట్టారు. చాలా మంచిది... దీనిపై పూర్తిస్థాయిలో ఎంక్వైరీ చేయండి. ఆ రోజున సీఐ నుంచి ఏసీపీలు, డీసీపీలు, సీపీలు అందరూ ఎంక్వైరీ చేశారు. జరిగిన ఘటనలపై ఆధారాలతో రిపోర్టు తయారుచేసి కోర్టుకు అందించారు. ఇప్పుడు కూడా మేం దర్యాప్తు చేయమనే చెబుతున్నాం. ఆ ఘటన వెనుక ఏం జరిగిందో తెలుసుకోవాలంటున్నాం. ఇక మరీ దారుణంగా హేమంత్ కు నాకు సంబంధాలు చెడడం వల్లే ఈ కిడ్నాప్ జరిగిందని రాశారు. 12 ఇళ్ల స్థలాలు, 5 విల్లాలు, 5 కార్లు నేను ఇచ్చానని... మా కోడలు తండ్రి సత్యనారాయణ బెంగళూరులో ఉంటారు.... ఇక్కడ సంగతులతో వారికేమీ సంబంధం లేదు... కానీ ఆయనను కూడా ఇందులో ఇరికించారు. ఆయన హేమంత్ కు ఎందుకు గిఫ్ట్ లు ఇవ్వాల్సి వచ్చింది? అని రాశారు” అంటూ ఎంవీవీ సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

## త్వరలో కొత్త చట్టం..

-మొదటిపేజీ తరువాయి



వ్యవస్థలో మార్పు రావాలి.. లోపాలు సరిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని వస్తున్న వార్తలపై విచారణ చేయిస్తామని హెచ్చరించారు. ఆప్కాబ్ వాట్సాప్ బ్యాంకింగ్ సేవలు ప్రారంభిస్తారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

**చంద్రబాబు మార్క్ ఇది: కేశినేని చిన్ని**

మరోవైపు.. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమం కోసం కృషిచేస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) వ్యాఖ్యానించారు. కేవలం 40 రోజుల్లోనే అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్లు కేంద్రం అందించిందని.. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు మార్క్ అని ఉద్ఘాటించారు. మహానాడు రోడ్డు నుంచి నిడమనూరు వరకు ఫ్లై ఓవర్, ఈస్ట్ బైపాస్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. మహానాడు రోడ్డు నుంచి నిడమానూరు వరకు ఆరు లైన్ల ఫ్లై ఓవర్‌కు కేంద్రం అనుమతి ఇచ్చిందని వివరించారు. ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఫిబ్రవరిలో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. రూ.2500 కోట్ల తో తూర్పు బైపాస్‌కు కూడా త్వరలో పరిపాలనా అనుమతులు రాబోతున్నాయని స్పష్టం చేశారు. వీటి నిర్మాణాల కోసం పరిపాలన అనుమతులు కేంద్రం మంజూరు చేసిందని గుర్తుచేశారు. త్వరలోనే తూర్పు బైపాస్ డీపీఆర్‌ను జాతీయ రహదారి అధికారులు సిద్ధం చేస్తున్నారని వివరించారు.

**అమరావతికి రైల్వే లైన్ రావడం సంతోషకరం..**

మూడేళ్ల కాలపరిమితిలో ఈస్ట్ బైపాస్ పూర్తి చేస్తామని అన్నారు. మహానాడు, నిడమనూరు మధ్య ఆరు వరుసల ఫ్లై ఓవర్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు కేంద్రం మంజూరు చేసిందని తెలిపారు. డీపీఆర్ కూడా ఇప్పటికే సిద్ధం చేశారన్నారు. ఇది రెండేళ్ల కాలపరిమితిలో పూర్తి చేస్తామని వివరించారు. నగర ప్రజలు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అమృత్ పథకం కింద విజయవాడ రైల్వేస్టేషన్ పరిగణించారని చెప్పారు. నిధులు త్వరలోనే విడుదల అవుతాయని తెలిపారు. రేడియల్ రోడ్లను కూడా నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. అమరావతికి రైల్వే లైన్ రావడం సంతోషకరమని కేశినేని చిన్ని పేర్కొన్నారు.

## గెలిచేదెవరు?



-మొదటిపేజీ తరువాయి

దీంతో ఆస్థానానికి ఖాళీ ఏర్పడటంతో ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. ఈనెల 30వ తేదీన ఎన్నిక జరగనుంది. ఈక్రమంలో బొత్స సత్యనారాయణకు టికెట్ ఇస్తారని విశాఖ జిల్లా నేతలు ఊహించలేదు. కనీసం ఆయన పోటీలో ఉన్నారన్న విషయం చర్చకు రాలేదు. కానీ వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అనూహ్యంగా బొత్స సత్యనారాయణ అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. ఇదే కోటాలో ఇప్పటికే ఎమ్మెల్సీగా ఉన్న కళ్యాణి.. సొంత జిల్లా శ్రీకాకుళం.. ఇప్పుడు మరోసారి పక్క జిల్లాకు చెందిన బొత్స సత్యనారాయణకు విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వడంతో సొంతపార్టీ నేతలు తీవ్ర అసహనం వ్యక్తంచేస్తున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. గత సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ భార్య ఝాన్సీలక్ష్మిని పోటీ చేశారు. ఎంపీ టికెట్ విషయంలో పెద్దగా ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. కానీ జిల్లాలో సీనియర్లంతా ఎమ్మెల్యేలుగా ఓడిపోవడంతో ఎమ్మెల్సీ స్థానంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ వారి ఆశలను అధినేత అడియాశలు చేయడంతో ప్రస్తుతం విశాఖ వైసీపీలో లోకల్, నాన్ లోకల్ వార్ నడుస్తోందట.

**బొత్స గెలుస్తారా..**

వైసీపీకి విశాఖపట్టణం జిల్లాలోని స్థానిక సంస్థల్లో ప్రస్తుతానికి బలం ఉంది. కానీ ఈ ప్రజాప్రతినిధుల్లో చాలామంది సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత టీడీపీ కూటమి వైపు చూస్తున్నారనే చర్చ జరుగుతోంది. దీంతో బొత్స సత్యనారాయణ గెలుస్తారా.. లేదా అనేది ఆసక్తిగా మారింది. బొత్స సత్యనారాయణ సామాజికంగా, ఆర్థికంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో బలమైన నాయకుడిగా ఉన్నారు. దీంతో ఆయనను అభ్యర్థిగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో క్యాంపు ఏర్పాటుచేసి.. విజయానికి కృషి చేస్తారనే అంచనాతో బొత్సను అభ్యర్థిగా ప్రకటించి ఉండొచ్చనే ప్రచారం సాగుతోంది. కానీ నాన్ లోకల్‌ను అభ్యర్థిగా ప్రకటించడంతో సొంత పార్టీ నేతలు సహకరిస్తారా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# మార్కాపురం మున్సిపాలిటీలో....

## చైర్మన్ కుర్చీ కోసం సిగపట్లు
## వైసిపిలో బాల మురళీకృష్ణ, డాక్టర్ కనకదుర్గల మధ్య అగ్రిమెంట్ వార్
## కినుకు వహించిన టీడీపీ

**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఆగస్టు 3)**

మార్కాపురం మున్సిపాలిటీలో చైర్మన్ కుర్చీ కోసం సిగపట్లు పడ్తున్నారు. వైఎస్సార్ సీపీ వర్గాల్లో అగ్రిమెంట్ వార్ నడుస్తుండగా టిడిపి నిశితంగా పరిశీలిస్తోంది. అవకాశం కోసం అన్నట్లుగా టిడిపి నాయకులు ప్రయత్నిస్తున్నా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. గత మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో వైసీపీ తరపున చైర్మన్ పదవి కోసం పోటీ తీవ్రంగా ఉండటంతో నాటి ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, చెప్పల్లి కనకదుర్గల మధ్య సయోధ్య కుదిర్చారు. పోటీలో ఉన్న చిర్లంచర్ల బాలమురళీకృష్ణకు మొదటి విడతగా, రెండో విడత డాక్టర్ చెప్పలి కనకదుర్గ పదవిలో చెరి సగం ఉండేట్లు ఒప్పందం కుదిర్చారు. ఎన్నికల ఖర్చులను సైతం ఇరువురు భరించే విధంగా ఒప్పందం కుదిరింది. ఒప్పందం ప్రకారం ఎన్నికల ముందే చైర్మన్ బాలమురళీకృష్ణ తన పదవి నుంచి దిగిపోవాల్సి ఉంది. ఎన్నికల తరువాత వ్యవహారం చక్కబెడదాం అంటూ వాయిదా వేశారు. ఎన్నికలలో అధికారం కోల్పోయిన వైఎస్సార్‌సీపీ చైర్మన్ మార్పు వ్యవహారాన్ని అటకెక్కించింది. అయితే తాజాగా కౌన్సిలర్ డాక్టర్ కనకదుర్గ ఒప్పందం ప్రకారం బాలమురళీకృష్ణ దిగి పోవాల్సిందేనంటూ పట్టుబట్టింది. ఒప్పందానికి కాలం చెల్లిందంటూ బాలమురళీకృష్ణ తనను మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి కొనసాగమని చెప్పారని శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. దీంతో ప్రతిగా డాక్టర్ కనకదుర్గ సైతం చైర్మన్ పదవి నుండి దిగాల్సిందే నంటూ తాను ప్రెస్ నోట్ విడుదల చేసింది. నాడు ఒప్పందం కుదిర్చిన వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే ఒప్పందం ప్రకారం నడుచుకోవాల్సిందేనంటూ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అందులో భాగంగానే నాలుగు రోజుల క్రితం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లను ఎవరినీ హాజరుకాకుండా చూసినట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీలో చైర్మన్ కుర్చీ కోసం జరుగుతున్న పరిణామాలపై ప్రస్తుత మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆచితూచి వ్యవహరించాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో అధికారంలోకి రాగానే చాలా చోట్ల మున్సిపాలిటీలను తమ ఆధీనంలోకి తీసుకున్న సంగతి విధితమే. మార్కాపురంలో మాత్రం అలాంటి ప్రయత్నాలు ఏమీ కనపడటం లేదు. కానీ వైశ్య వర్గానికే చెందిన టిడిపి కౌన్సిలర్‌ను చైర్మన్ కుర్చీలో కూర్చోపెట్టాలనే డిమాండ్‌ను టిడిపి కౌన్సిలర్‌లు ఎమ్మెల్యే నారాయణరెడ్డి ముందు పెట్టినట్లు తెలిసింది. ఏది ఏమైనా చైర్మన్ కుర్చీ ఎవరిని వరిస్తుందో అనే చర్చ మార్కాపురంలో హాట్ టాపిక్‌గా మారింది.

**చైర్మన్ పదవి పై వస్తున్న వతందులు నమ్మవద్దు**
**బాలమురళి కృష్ణ, మున్సిపల్ చైర్మన్**

మాపై కక్ష కట్టి కొందరు వ్యక్తులు ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అసలు వాస్తవాలను గోప్యంగా పెట్టి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఎన్నికైన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గత మున్సిపల్ ఎలక్షన్స్‌లో తనకు మూడు సంవత్సరాలు కనకదుర్గకు రెండు సంవత్సరాలు అని ఒప్పందం చేసుకున్నది వాస్తవమే. కానీ అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఐదు సంవత్సరాలు బాలమురళీకృష్ణ అను నేను కొనసాగించవలసిందిగా బి ఫారం ఇచ్చి తెలియపరచగా అప్పటి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కనకదుర్గకు కొంత డబ్బులు ఇవ్వవలసిందిగా చెప్పారు. దానికి తాను ప్రస్తుతం తనకు అంత స్తోమత లేదు అని వీలు చూసుకుని కొంతకాలానికి మీరు చెప్పిన నగదును ఇస్తానని చెప్పగా దానికి కనకదుర్గ ఒప్పుకున్నారు. తరువాత ఎన్నికలు జరిగాయి. ప్రభుత్వం మారింది, ప్రస్తుతం మార్కాపురం పట్టణ వైయస్సార్సీపి ఇన్చార్జి అన్నా రాంబాబుతో కూడా ఎవరు సంప్రదించకుండా ఎవరికి వారు నిర్ణయాలు తీసుకొని పార్టీ పరువును భ్రష్టు పట్టిచ్చేందుకు పూనుకుంటున్నారు. అసలు విషయాలు బహిర్గతం చేయకుండా కొంత మంది పార్టీ పరువు తీసేలా ఊహగానాలు వినిపిస్తున్నారు. (తరువాయి 4లో...)

**ఇది తప్పుడు ప్రచారం కాదు**
**డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, కౌన్సిలర్**

మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కృష్ణ చెబుతున్న మాటలకు స్పందించకపోతే బాగోదని మాట్లాడుతున్నాను. ఇలా చెప్పటం వల్ల నిజం అబద్ధం అయిపోదు. ఎవరు పార్టీ పరువు తీస్తున్నారో, ఎవరు పార్టీ పరువు కాపాడుతున్నారో అందరికీ తెలుసు. ఇందులో కుట్రలు, కుతంత్రాలు ఏమీ లేవు. పనిగట్టుకుని తప్పుడు ప్రచారాలు









# కంభంలో విజృంభించిన డెంగీ

## 9వ తరగతి విద్యార్థి ఆలంపల్లి భరత్ డెంగీతో మృతి
## సరైన వైద్యం అందకనే మృతి
## ప్రభుత్వ వైద్యమే కాదు..
## ప్రైవేటు వైద్యం అంతంత మాత్రమే



**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, ఆగస్టు 3)**

కంభం పట్టణంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆలంపల్లి భరత్ డెంగీ వ్యాధితో మృతి చెందిన సంఘటన సంచలనం కలిగించింది. గత రెండు రోజులుగా పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలలో అరకొర వైద్యంతో కాలయాపన చేయడంతో వ్యాధి ముదిరి ప్లేట్ లెట్‌లు గణనీయంగా తగ్గాయి. ఉన్నత వైద్యం కొరకు ఒంగోలుకు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృత్యువాత పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**అరకొర వైద్యంతో భయాందోళనలో కంభం వాసులు**

కంభం పట్టణంలో ప్రభుత్వ వైద్యం సంగతి అలా పెడితే ప్రైవేటు వైద్యం అంతంత మాత్రంగానే ఉంది. ఏదైనా గుండెపోటు లాంటి సంఘటనలు సంభవిస్తే మృత్యువాత పడాల్సిందేనని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రాత్రి కంభం పట్టణంలో అమ్మవారి శాల వీధిలో ఉంటున్న ఆలంపల్లి భరత్ మరణవార్త తీవ్ర సంచలనం కలిగించింది. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి స్పెషలిస్ట్ వైద్యులను నియమించి వైద్య సౌకర్యం పెంపొందింప చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# తోటలను పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 3)**

నాగులుప్పలపాడు మండలంలో శనివారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా విస్తృతంగా పర్యటించారు. తొలుత నాగులుప్పలపాడు మండలం, మద్దిరాలపాడు గ్రామాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సందర్శించి జామ, సీతాఫలం పంటలను సాగుచేస్తున్న కాటా శేషయ్య, భైరపు రమాదేవిలకు సంబంధించిన పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ ఉద్యాన పంట సాగుకు సంబంధించి 2018-19 సంవత్సరంలో డ్రిప్ ఇరిగేషన్ స్కీమ్ కింద యూనిట్ ఖరీదు రూ.61,711లు ప్రభుత్వం మంజూరు చేయగా అందులో సబ్సిడీ కింద రూ.46,108లు పోను రైతు వాటాగా రూ.15,603లు చెల్లించడం జరిగిందని ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ విధానం ద్వారా చేపడుతున్న జామ సాగు వివరాలను ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ వివరించారు. ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని జిల్లా ఉద్యానశాఖ అధికారి గోపీచంద్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో ఉద్యాన పంటలను మరింతగా ప్రోత్సహించడంతో పాటు ఆర్గానిక్ పంటను కూడా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఉద్యాన శాఖ, ఎపిఎంఐపి

(తరువాయి 4లో...)

# మైనర్ బాలిక అత్యాచారం, గర్భవతిని చేసిన కేసులో ముగ్గురు ముద్దాయిలు అరెస్టు

## మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)**

మైనర్ బాలిక పై పైఅత్యాచారం చేసి గర్భవతిని చేసి బిడ్డకు జన్మనిచ్చిన కేసులో ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం

(తరువాయి 4లో...)




# ఇంటర్ బాలిక ప్రసవించిన కేసులో ప్రత్యేకాధికారి, ఏఎన్ఎం విధుల నుంచి తొలగింపు

## జిల్లా విద్యాశాఖాధికారి సుభద్ర

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 3)**

ఇంటర్ బాలిక ప్రసవించిన కేసులో ప్రత్యేకాధికారి వి అరుణ కుమారి, ఏఎన్ఎం జె సత్యవతిలను ఉద్యోగం నుంచి తొలగిస్తూ డిఈఓ సుభద్ర శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే కొత్తపట్నం మండలం పాదర్తి-మోటుమాల గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో రెండు రోజుల క్రితం ఇంటర్ బాలిక ప్రసవించిన ఘటనపై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సీరియస్ అయ్యారు. ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖాధికారి సుభద్ర విచారణ చేసి నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. నివేదిక ప్రకారం నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాలయ ప్రత్యేకాధికారి వి అరుణ కుమారి, ఏఎన్ఎం జె సత్యవతిని ఉద్యోగం నుంచి తొలగిస్తూ డిఈఓ ఉత్తర్వులు జారీ చేశారు.



# మార్కాపురం మున్సిపాలిటీలో....

చేయాల్సిన అవసరం ఎవరికీ లేదు. ఎవరిని బజారుకు ఈడ్చాల్సిన అవసరం కూడా లేదు. మీడియాలో వస్తున్న వార్తలన్నీ వదంతులైతే కాదు అన్ని వాస్తవాలే. మార్కాపురం నియోజకవర్గంలో జరిగిన విషయాలన్నీ పార్టీ పెద్దలకు తెలుసు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బి ఫాం ఇచ్చారని అన్నారు. బీఫామ్ దేనికి ఇస్తారో దేనికి ఇవ్వరో తెలుసుకోవాలి. జులై నెలాఖరులో జరిగిన మున్సిపల్ సమావేశానికి కౌన్సిలర్లు ఎందుకు హాజరు కాలేదో ఒక్కసారి ఆలోచించగలరు. ఖచ్చితంగా తనకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉంది. నాయకుడంటే ఒక మాట మీద నిలబడే వ్యక్తి అయి ఉండాలి. నిబద్ధత కలిగి ఉండాలి. అవసరానుకూల మాటలు మాట్లాడడం మీరైనా, నేనైనా మాట మార్చడం మంచిది కాదు. ఇచ్చిన మాట ప్రకారం నిలబడితే ఇద్దరికీ గౌరవంగా ఉంటుంది.

# మైనర్ బాలిక అత్యాచారం, గర్భవతిని చేసిన కేసులో ముగ్గురు ముద్దాయిలు అరెస్టు

జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన సామాజిక వర్గానికి చెందిన బాలికను కొందరు వ్యక్తులు లోబర్చుకొని ఆమె పై బలత్కారం చేసి గర్భవతి చేశారని తెలిపారు. చివరికి ఆ పాప బిడ్డకు జన్మనివ్వడం, ఆ బిడ్డ మృతి చెందటం జరిగిందన్నారు. ఈ ఘటన పై చీమకుర్తి పోలీస్ టీం క్షుణ్ణంగా దర్యాప్తు చేసి నిందితులను ఫోక్సో చట్టం కింద అరెస్టు చేసి రిమాండుకు పంపడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు మీ పిల్లలు ప్రవర్తన ఎలా ఉంది, కాలేజీలో ఏం జరుగుతుంది, చదువుతున్నారా చదవడం లేదా వెళుతున్నారా వెళ్ళటం లేదా అనేది కూడా ఒకసారి చూసుకొని పిల్లలకు అవగాహన చేయాలని సూచించారు. అలాగే పోలీస్ తరపున ప్రతి కళాశాలలో ఇలాంటి ఘటనలు జరగకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని చిన్న పిల్లలపై అత్యాచారం జరిగితే తప్పనిసరిగా కఠిన శిక్షలు పడతాయని ఆయన తెలిపారు. నగరంలో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ కొత్తగా కొన్ని మార్పులు చేసి వాహనాలు సాఫీగా వెళ్లే విధంగా చూస్తున్నామని, ఎవరైనా ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే వారి పై చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. నెంబర్ ప్లేట్లు గాని సైలెన్సర్లు మార్చుకొని వాహనం నడిపితే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ట్రాఫిక్ రూల్స్‌కు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి కిషోర్ బాబు, చీమకుర్తి సీఐ సుబ్బారావు, ఎస్ఐ వెంకట కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తోటలను పరిశీలించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా











అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడలోని పశు ఉత్పత్తి క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పశు ఉత్పత్తి క్షేత్రంలో ఒంగోలు జాతి ఆవుల ఉత్పత్తికి తీసుకుంటున్న చర్యలు, వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి ఉప సంచాలకులు రవి కుమార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. పశు క్షేత్రంలో విభాగాల వారీగా పశు సంరక్షణకు చేపడుతున్న పనులను, పశు గ్రాసాభివృద్ధి సాగును జిల్లా కలెక్టర్ పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పశు ఉత్పత్తి క్షేత్రంలో పశు ఉత్పత్తికి తీసుకుంటున్న చర్యల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ వెంట పశు సంవర్ధక శాఖ జేడి బేబి రాణి, పశు క్షేత్ర వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలులో పోషక విలువలు



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 3)

కొండపి మండలం చోడవరంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాలు పోషక విలువల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ విక్టోరియా రాణి మాట్లాడుతూ తల్లిపాలులో పోషక విలువలు ఉన్నాయని, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని, తల్లిపాలు బిడ్డకి తల్లికి ఎంతో ఆరోగ్యకరమన్నారు. తల్లిపాల వలన సంపూర్ణ ఆరోగ్యంతో పాటు శిశువుకు రోగ నిరోధక శక్తి ఎదుగుదల లోపంతో పాటు భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు ఉండవని, తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవనవన్నారు. తల్లిపాలే తల్లికి బిడ్డకి ఎంతో క్షేమమని సిడిపిఓ విక్టోరియా రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హేమలత, ఆయా పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డక్కిలి కాకతీయ కాలేజీలో న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు

(షణ్ముఖ వెలుగు, డక్కిలి, ఆగస్టు 3)



తిరుపతి జిల్లా డక్కిలి మండలం కాకతీయ డిగ్రీ అండ్ జూనియర్ కళాశాల నందు న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు మండల లీగల్ సర్వీసెస్ కమిటి శనివారం ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి ముఖ్య అతిథిగా వెంకటగిరి జడ్జ్ అనూష విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ మన జీవితాలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఎటువంటి భేదాలు లేకుండా ప్రతి ఒక్కరి తలరాతల మార్చే శక్తి చదువుతోనే సాధ్యమవుతుందని, అలాంటి చదువును కొంత మంది యువత కొన్ని చెడు వ్యసనాలకు అలవాటు పడి వారి విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ముఖ్యంగా డ్రగ్స్‌కి యువత బానిసత్వం ఏర్పరుచుకున్నారని, అలాంటి వ్యసనాల వల్ల వారి జీవితంతో పాటు కుటుంబ జీవితాలు కూడా రోడ్డుపైకి రావాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని, డ్రగ్స్ నిర్మూలనపై చట్టాలు కఠినంగా ఉంటాయని అందుకు పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా మండల చుట్టుప్రక్కల గ్రామాలలో కొంతమంది డ్రగ్స్‌ని వ్యాపారంగా చేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని, అలాంటి సమాచారాలను విద్యార్థులు స్వీకరించి వెంటనే డక్కిలి పోలీస్ సిబ్బందికి తెలియపరచాలంటూ ఇకనైనా యువత చెడు వ్యసనాలకు నాంది పలికి మంచి భవిష్యత్తుపై దృష్టి పెట్టి,తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా మంచి విద్యాభ్యాసంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వెంకటగిరి జడ్జ్ అనూష, అడ్వకేట్ గాంధీ, మండల ఎంఈఓ వెంకటేశ్వర్లు, డక్కిలి పోలీస్ సిబ్బంది, కాకతీయ డిగ్రీ అండ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

## తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగం నాయకులు కొమ్మూరి రవిచంద్ర







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)

ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించుకోవచ్చని తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగం నాయకులు కొమ్మూరి రవిచంద్ర అన్నారు. వర్గీకరణ అమలుకు తీర్పుచ్చిన సందర్భంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి, దామచర్ల ఆంజనేయులు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ జగజీవన్ రావు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,మంద కృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణ అమలు చేశారని ఆ తర్వాత రిజర్వేషన్ రద్దు కాబడి సుప్రీంకోర్టులో చేరిందని అన్నారు. చంద్రబాబు నాయుడు వర్గీకరణ చేసిన సందర్భంలో అనేకమంది మాదిగలకు మాది ఉప కులాలకు ఎంతోమందికి రద్దు అని తెలిపారు. మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతో సుప్రీంకోర్టులో ఏబిసిడి వర్గీకరణ అను కూలంగా తీర్పురావటం వెంటనే ఈ వర్గీకరణ అమలు జరుగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం చేపట్టామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ విభాగం నాయకులు చుండు శ్యామ్, కార్పొరేటర్ ఓట్స్ వర్త్ , హగ్గయ్యరాజు, మేరీ రత్నకుమారి, డొక్కా శ్రీనివాసరావు, గొల్లపూడి బాబురావు, బండారు మదన్, కొక్కిలిగడ్డ లక్ష్మి, ప్రభావతి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేకల వారి జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 3)

శ్రీరంగాపురం గ్రామానికి చెందిన మేకల రమణయ్య సతీమణి అనూషల కుమారుడు సాక్షిత్ యొక్క మొట్టమొదటి జన్మదిన వేడుకలు కనిగిరి ఎంజీఆర్ ఫంక్షన్ హాల్ నందు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. తన కుటుంబీకులు, బంధు మిత్రులతో తమ కుమారుడిని ఆశీర్వదించిన ప్రతి ఒక్క ఆత్మీయులు, బంధువులు, మిత్రులు, గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి మండలం తుమ్మకుంట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఇండ్ల రామకృష్ణ, యువ నాయకుడు రవి, మేకల వెంకటేష్, కామనబోయిన శ్రీనివాసులు, అన్నబోయిన గురు శేఖర్, యాదగిరి బాలచందు, తదితరులు పాల్గొని ఆ చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వచనాలు అందజేశారు.

# పుస్తకాలనే కాదు ప్రపంచాన్ని చదవాలి

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి







(షణ్ముఖ వెలుగు, సర్వేపల్లి, ఆగస్టు 3)

వెంకటాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఐదేళ్ల తర్వాత మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని సమాజంపైనా అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా టెక్నాలజీనీ అవపోసన పెట్టాలని సూచించారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించడం ద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# టీటీడీ జేఈవో వెంకయ్య చౌదరిని కలిసిన వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల



(షణ్ముఖ వెలుగు, తిరుమల, ఆగస్టు 3)

తిరుమల తిరుపతి దేవస్థానం జాయింట్ ఎగ్జిక్యూటివ్ అధికారి వెంకయ్య చౌదరిని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## తహసీల్దార్‌గా విధుల్లో చేరిన జయవర్ధన్



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 3)
సాధారణ బదిలీలో భాగంగా బి.జయవర్ధన్ కనిగిరిలో డిఏఓగా (డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా) పనిచేస్తూ తర్లుపాడు మండల తహసీల్దార్‌గా శనివారం విధుల్లో చేరారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న



అబ్దుల్ హమీద్ నెల్లూరు జిల్లాకు బదిలీ కావడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త తహసీల్దార్‌గా బి.జయవర్ధన్ బాధ్యతలు చేపట్టగా ఈయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ అబ్దుల్ హమీద్‌కు కార్యాలయ సిబ్బంది పూలమాలవేసి శాలువతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డిటిఎస్ కే ఖలీల్, సీనియర్ అసిస్టెంట్ రాయణరెడ్డి,, మండల సర్వేయర్ ,పి,వెంకటేశ్వరు, వీఆర్వో కెవి, ప్రకాష్ రావు, జూనియర్ అసిస్టెంట్ టైపిస్టు, కాసిం, భాష, అటెండర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి బిఎస్ఎన్ఎల్ 4జీ సేవలు

### బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ ఎస్ కే అజీర్ వెల్లడి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)
బిఎస్ఎన్ఎల్, టిసిఎస్ భాగస్వామితో త్వరలో 4జి ఇన్స్టాలేషన్ చేస్తున్నామని బిఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్‌కే అజీర్ తెలిపారు. బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 271 టవర్స్ పరిధిలో ఈ ఏడాది జులై 31 నాటికి 27 టవర్స్ 4జీ ఇన్స్టాలేషన్ పూర్తి అయిందని తెలిపారు. అక్టోబర్ నెల ఆఖరి నాటికి జిల్లాలోని అన్ని టవర్స్‌లో ఫోర్‌జి ఇన్స్టాలేషన్ పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. వీటితోపాటు సుమారు 40 కొత్త టవర్స్ ను ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాలకు ఫోర్ జి కవరేజ్ ఇవ్వటానికి ప్లాన్ చేస్తున్నట్లు చెప్పారు. బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు 4జీ సేవలు పొందేందుకు వారి మొబైల్ ఫోన్లో 4జీ సిమ్ కార్డు ఉండాలని అన్నారు. ప్రకాశం జిల్లాలో 7,774 మంది కస్టమర్లు ఫోర్ జి మొబైల్ హ్యాండ్సెట్ కలిగి ఉన్నారని, మరి కొంత మంది 2 జి వాడుతున్నారని వారు ఫోర్ జి సిమ్‌కు మార్చుకోవాలని పేర్కొన్నారు. 4జీ సిమ్‌కు మారేవాళ్ళు సమీపంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్‌కు కానీ, ఫ్రాంచైజ్ షోరూమ్‌కు కానీ, బిఎస్ఎన్ఎల్ రిటైల్స్ దగ్గరకు కానీ, గొడుగు వేసి రోడ్లలో షో పెట్టినవారి దగ్గరకు డీలర్స్ వద్దకు కానీ, వెళ్లి పూర్తిగా 4జీ ఉచిత సిమ్ కార్డు పొందాలని ఆయన కోరారు.

## 20వ డివిజన్ ఇన్‌ఛార్జి ఆర్ఎస్ఆర్‌ను పరామర్శించిన రూరల్ వైసీపీ ఇన్చార్జ్ ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 3)
నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర వైసీపీ సేవాదళ్ కార్యదర్శి రావు శ్రీనివాసరావు (ఆర్ఎస్ఆర్)ను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యం గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆర్ఎస్ఆర్‌ను 20 డివిజన్లోని వనంతోపు ప్రాంతంలో ఆయన నివాసంలో వైసీపీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి తదితరులు పరామర్శించి, ఆరోగ్య సమాచారంను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లు సుధాకర్ రెడ్డి, రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పేర్నాటి కోటేశ్వరరెడ్డి, బట్టేపాటి నరేంద్రరెడ్డి, వారాల లక్ష్మినారాయణ, బెల్లంకొండ వెంకయ్య, మొయిండ్దీన్, పోతురాజు రమాదేవి, సువార్తమ్మ, రూపేష్, పోలంరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, గడ్డం రఘురామయ్య, బొమ్మ నవీన్ రెడ్డి, చైతన్య, శ్రీనాథ్, గజపతి, లక్ష్మీనారాయణ, మారెళ్ళ రాజశేఖర్, నాగ శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

# గిరిజనులు రాజ్యాంగ పరమైన ఫలాలు అందిపుచ్చుకోవాలి

### గిరిజనుల చదువు అభివృద్ధికి మలుపు అని అవగాహన కలిగి ఉండాలి
### రిజర్వేషన్ ఫలాలు ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలి
### కందుకూరు న్యాయ సేవా ప్రాధికార సంస్థ న్యాయ మూర్తి పి పూర్ణిమా దేవి







(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 3)
గిరిజనులు రాజ్యాంగ పరమైన ఫలాలు అంది పుచ్చుకోవడంతో పాటు గిరిజన హక్కులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కందుకూరు ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి పి పూర్ణిమా దేవి గిరిజనులకు పిలుపు ఇచ్చారు. శనివారం సింగరాయకొండ గ్రామ పంచాయతీ సుందర నగర్ గిరిజన కాలనీలో కందుకూరు న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఏర్పాటు చేసిన గిరిజన హక్కులు చట్టాల పై అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది స న్నెబోయిన శ్రీనివాస నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి పూర్ణిమ దేవి మాట్లాడుతూ ప్రధానంగా గిరిజనులు తమ పిల్లల్ని బడులకు పంపాలని వారిని చదివించుకోవలని కోరారు. చదువుకు మించిన సంపద మారేది ఉండదని రాజ్యాంగం కల్పించిన రాజ్యాంగ ఫలాలను అంది పుచ్చుకుని జీవితాలను తీర్చి దిద్దుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ చదువు అభివృద్ధికి మలుపు అని ప్రతి గిరిజన కుటుంబం గుర్తించుకోవాలని, పిల్లల్ని తప్పనిసరిగా బడికి పంపాలని పిలుపు ఇచ్చారు. చదువుకుని రాజ్యాంగం కల్పించిన రాజ్యాంగ ఫలాలను, రిజర్వేషన్ ఫలాలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందేందుకు చైతన్య వంతులు కావాలని ఆయన పిలుపు ఇచ్చారు. గిరిజన సమాజంకు ప్రభుత్వాలు రాజ్యాంగ ఫలాలను అందుబాటులోకి తెచ్చిందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గిరిజనులకు ఆరోగ్య భద్రత అందుబాటులో ఉండే విధంగా వైద్య ఆరోగ్య శాఖ, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగరాయకొండ సీఐ చావా హజరత్తయ్య మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన విధంగా గిరిజనులు చట్టపరంగా పోలీస్ ద్వారా సత్వర న్యాయం పొందేందుకు పోలీస్ సహకారం పొందవచ్చని పిలుపు ఇచ్చారు. చట్టాన్ని పరిరక్షించడం, సత్వర న్యాయం అందించడంలో పోలీస్ అందుబాటులో ఉంటారని పోలీస్ సేవలు పొందవచ్చన్నారు. అనంతరం సింగరాయకొండ ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి పి పూర్ణిమ దేవి,అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.నిఖిల్ రెడ్డి ప్రారంభించారు. సుందరనగర్ గిరిజన కుటుంబాలు, ఆ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నగేష్ కుమారి, ఇంఛార్జి తహసీల్దార్ డి టి వెంకటేశ్వర రావు, ఎస్సై తుళ్లూరు శ్రీ రాం, ఎజిపి కొత్తూరి హరికోటేశ్వర రావు, బార్ అసోసియేషన్ కార్యదర్శి సంపత్,న్యాయ సేవా సహాయకుడు రొటీరియన్ పంతగాని వెంకటేశ్వర్లు, సింగరాయకొండ ప్రభుత్వ వైద్యశాల వైద్యుడు డాక్టర్ చైతన్య, న్యాయ సేవా ప్రాధికార సంస్థ సిబ్బంది, ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్స్ ప్రమోషన్ ఆర్డర్స్ వెనక్కి తీసుకున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

### యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారసాల సుబ్బరమ్మ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)




అంగన్‌వాడీ వర్కర్స్ ప్రమోషన్ ఆర్డర్స్ వెనక్కి తీసుకున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, రాజకీయ వేధింపులు ఆపాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారసాల సుబ్బరమ్మ డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుసాల సుబ్బరావమ్మ మాట్లాడుతూ ఒంగోలు ప్రాజెక్టు పరిధిలో ఐదు మంది అశ్విని ,కీర్తి ,సల్మా, భవాని, రంజాన్ ,విజయ ,హెల్పర్స్ కు అర్హులైన వారికి జూన్ 25వ తేదీన కలెక్టర్ టీచర్స్ గా ప్రమోషన్లు ఆర్డర్ కాపీ ఇవ్వటం జరిగింది. ఈ ఐదు మంది తొమ్మిది రోజులు విధుల్లో చేరి నిర్వహించడం జరిగింది. జులై మొదటి వారంలో ఇక్కడున్న అధికారులు సిడిపిఓ, పీడీ అంగన్వాడి సెంటర్‌కు వెళ్లి వారిని భయాందోళన గురిచేసి, జిల్లా కలెక్టర్ ఆర్డర్స్ వెనక్కి తీసుకొని హెల్పర్స్ గానే మీరు పని చేయాలని చెప్పడం జరిగింది. దీనిపైన యూనియన్‌గా ప్రస్తుతం ఉన్న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సిడిపిఓని, పీడీపై ఎలాంటి చర్యలు తీసుకోపోవటం దుర్మార్గం చర్య అన్నారు. ఇక్కడ ఉన్న అధికారులకి, ప్రజాప్రతినిధులకి యూనియన్ తరపున చెప్పదలుచుకుంది అంగన్వాడి వర్కర్స్‌ని ఐక్యంగా చేసి చలో పిడి ఆఫీస్‌కి పిలిపిస్తామని హెచ్చరించారు.. ఇచ్చిన ఆర్డర్స్ కాపీన ఇంప్లిమెంట్ చేయాలని చెప్పారు .రాష్ట్రంలో అంగన్వాడి వర్కర్స్ పైన జరుగుతున్న రాజకీయ వేధింపులను అరికట్టాలని ఆగస్టు 5వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో ఉన్న స్కీం వర్కర్స్‌లో పనిచేస్తున్న కార్మికులు అంగన్వాడి ఆశ మిడ్ డే మిల్స్ పట్టణ ఆర్పీలు ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్మికులు అందరూ కూడా చిరు ఉద్యోగులు వీళ్ళందరూ పై జరుగుతున్న రాజకీయ వేధింపులు ఆపాలని కనీస వేతనాలు ఇవ్వాలని ఉపాధి పద్ధతి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే జరుగుతున్న దాడుల్ని అరికట్టాలని లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళన పోరాటానికి సన్నద్ధం కావాలని అంగన్వాడీ వర్కర్స్‌కి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ ఒంగోలు , జిల్లాలో అంగన్వాడి వర్కర్స్ పై ప్రమోషన్ వెనక్కి తీసుకునే విధానాన్ని ఆపాలని సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజాప్రతినిధుల్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న స్కీమ్ వర్కర్స్, పంచాయతీ మున్సిపల్ కార్మికులు తొలగింపులు ఆపాలని వాళ్లకి ఉపాధి భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఒంగోలు నగర్ కార్యదర్శి టి.మహేష్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కుమారి ,మున్ని తదితరులు పాల్గొన్నారు.

## ఆటోనగర్, ఎన్టీఆర్ నగర్ ఏర్పాటు చేయండి

### ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు వినతి

(షణ్ముఖ వెలుగు, వింజమూరు, ఆగస్టు 3)



వింజమూరు పట్టణ పరిధిలో ఆటోనగర్, ఎన్టీఆర్ నగర్ ఏర్పాటు చేయాలని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకుల ఆమోదంతో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, గణపం సుదర్శన్ రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు, జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టులు గువ్వల రవీంద్రారెడ్డి, లెక్కమ నేనిరాజేష్ నాయుడులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వింజమూరు పట్టణంలోని ఆటోమొబైల్స్ వర్కర్స్‌కు ఆటోనగర్, ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని విన్నవించారు. మెకానిక్, వృత్తి పనులు చేసుకుంటూ, ఎన్నో సంవత్సరాలుగా బాడుగలు చెల్లిస్తూ, సొంత షెడ్లు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. వింజమూరు పట్టణంలో అత్యధిక బాడుగలు చెల్లిస్తూ మెకానిక్ జీవనం ప్రశ్నార్థకంగా మారిందని, వీరికి ప్రత్యేకంగా ఆటోనగర్ ఏర్పాటు చేస్తే వీరి జీవన విధానాలు మెరుగుపడతాయని, తెలియజేశారు. అదేవిధంగా శ్రీ రాఘవేంద్ర ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా ఉన్న 284 సర్వే నెంబర్లు 205 ప్లాట్లు 2001లో అప్పటి టిడిపి ప్రభుత్వంలో కుటుంబ నియంత్రణల ఆపరేషన్ చేయించుకున్న వారికి మరియు డ్రైవర్లకు కుట్టు మిషన్ టైలర్లకు జర్నలిస్టులకు నివేశ స్థలాలు మంజూరు చేసి ఉన్నారని, అప్పటి నుంచి ఇప్పటివరకు విద్యుత్, రోడ్లు నీటి వసతి లేక ఇంటి నిర్మాణాలు జరగలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆ ప్రాంతాన్ని ఎన్టీఆర్ నగర్ లేక శ్రీ చంద్రబాబు నగర్ ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించి, మన ప్రభుత్వంలో ఇంటి నిర్మాణాలకు మొదటి ప్రాధాన్యత కల్పించి ఎన్టీఆర్ గృహ నిర్మాణం ద్వారా కాలనీలు ఇప్పించి అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే శ్రీ కాకర్ల దృష్టికి తీసుకువచ్చారు. కార్మికులు, లబ్ధిదారుల కోరిక మేరకు రెండు కూడా మంచి పనులు అయినందున కచ్చితంగా చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో రెండు ప్రాంతాలను పరిశీలిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఇతర నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## నియోజకవర్గంలోని ఆరోగ్య కేంద్రాల్లో సకల వసతులు ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా సంపూర్ణ సహకారం

### ప్రతి పిహెచ్‌సీకి మినరల్ వాటర్ ప్లాంట్, సీహెచ్‌సీలకు జనరేటర్లు, వాషింగ్ మిషన్లు
### ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్ వినియోగించుకుని వసతుల కల్పన
### వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రం పరిశీలన సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 3)
నెల్లూరులో నిన్న డీఎంహెచ్ఓ, డీసీహెచ్ఎస్, వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య కేంద్రాల వారీగా అవసరాలపై ఆరా తీసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం వెంకటాచలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని స్వయంగా పరిశీలించారు. రూ.4.33 కోట్లతో నిర్మించిన ఈ ఆరోగ్య కేంద్రం భవనాన్ని 2018లో నేనే ప్రారంభించినట్లు సోమిరెడ్డి తెలిపారు. వేలాది మంది ప్రజలు ఈ ఆరోగ్య కేంద్రంలో వైద్యసేవలు పొందుతుండటం అభినందనీయమన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా అన్ని వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వెంకటాచలంతో పాటు పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రాలకు జెనరేటర్లు, వాషింగ్ మిషన్లు, కంప్యూటర్లు, ఆపరేషన్ థియేటర్‌లో అవసరమైన లైట్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. వైద్య సేవలు పొందుతున్న వారి సంఖ్య పెరుగుదలకు అనుగుణంగా వెంకటాచలం సీ.హెచ్.సీకి అదనపు మందుల సరఫరాకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏసీల రిపేర్లు, నర్సింగ్ స్టేషన్ల ఏర్పాటు, మరుగుదొడ్ల పార్టీషియన్, స్టాఫ్ వాష్ రూమ్స్ తదితర సమస్యలపైనా ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. త్వరలోనే వెంకటాచలంతో పాటు పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో పోస్టుమార్టం సేవలు ప్రారంభం కాబోతున్నాయన్నారు. పోస్టుమార్టం గదుల్లో అవసరమైన పరికరాలు, ఫ్రీజర్లు సమకూర్చేందుకు చర్యలు చేపడతామన్నారు. వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రంలోని మార్చురీ గదికి కనెక్టవిటీ రోడ్డు నిర్మిస్తామన్నారు. రోగులకు మధ్యాహ్నం, రాత్రి భోజనాన్ని అందిస్తున్న స్వర్ణభారత్ ట్రస్ట్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రానికి అవసరమైన వసతులు కల్పిస్తామని, ప్రజలకు ప్రైవేటుకు దీటుగా సేవలందించడం వైద్యాధికారులు, సిబ్బంది బాధ్యత అన్నారు.

## కూల్ డ్రింక్ షాపులో చోరీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 3)
మార్కాపురం మండలంలోని దరిమడుగు గ్రామంలో శుక్రవారం రాత్రి ఓ కూల్ డ్రింక్ షాపులో చోరీ జరిగింది. షాపు షట్టర్లు పగలగొట్టి గుర్తుతెలియని దుండగులు షాపులోకి ప్రవేశించి షాపులోని కూల్ డ్రింక్స్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, సిగరెట్లతోపాటు కొన్ని వస్తువులు దోచుకెళ్లారు. చోరీకి గురైన వస్తువుల విలువ రూ.15 వేలు ఉంటుందని బాధిత షాపు యజమాని తెలిపారు. చోరీ చేసి వెళ్తూ దొంగలు జెరాక్స్ మిషన్‌పై కూల్ డ్రింక్ పోశారు. విషయం తెలుసుకున్నామని, గ్రామీణ ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తండ్రి ఆశయ సాధన కై పోరాడుతున్న నిత్య కృషీవలుడు బెల్లపోలు సునీల్ ముదిరాజ్



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఆగస్టు 3)

పేదరికంలో పుట్టి, ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆశతో ముందుకు నడిచి, బాల్యమంతా భారంగా గడిచినా, బడి ఫీజులు కట్టలేని పరిస్థితి లో ఎంతో కఠోర దీక్షతో చదువుకుని చిన్న చిన్న ఉద్యోగ ప్రయత్నాలు చేసుకుంటూ, ఎన్నో అవమానాలు,కష్టాలు పడి,తండ్రి ఆశయ సాధనకై నిరంతరం శ్రమిస్తూ సత్యవేడు గడ్డపై రాణిస్తున్నారు బెల్లపోలు సునీల్ ముదిరాజ్. తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గంలో నివాసముంటున్న కీ.శే బెల్లపోలు మురళీ, ఉష దంపతులకు జన్మించిన బీ సునీల్ ముదిరాజ్. బాల్యమంతా కష్టాలలో గడిపి, ఐదో తరగతి నుంచి ఆపదలను చూస్తూ,..కన్నీళ్ళు దిగమింగకుని మెకానిక్‌గా, కూలి పనులు చేసుకుంటూ జీవించాడు. బంధువులు వేధించినా ఎందరో ఎగతాళి చేసినా, మరెందరో విమర్శలు చేసినా అందరికీ ఒకేలా సమాధానం చేస్తూ ముందుకు సాగారు.

**తండ్రి మరణం**

2015లో తండ్రి మరణంతో విషాదంలోకి తండ్రి బంధువులు, ఎందరో విమర్శలు చేసినా ఎవ్వరూ పట్టించుకోక పోయినా, ఇంటి బాధ్యత తనపై వేసుకుని అహర్నిశలు శ్రమించి, అన్నీ తానై చూసుకున్నారు.

**రాజకీయ ప్రవేశం**

సత్యవేడు నియోజకవర్గ ఆమ్ ఆద్మీ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గా బెల్లపోలు సునీల్ ముదిరాజ్. సత్యవేడు నియోజకవర్గంలో రాజకీయ రంగప్రవేశం ఆమ్ ఆద్మీ పార్టీ ద్వారా ప్రజలకి సేవచేసే ఆలోచనలో యువతతో ముందుకు నడిచారు. అవమానం జరిగిన చోటే సన్మానం పొంది, విమర్శల ప్రశంసలు ఎన్నో పొందారు. నీరుగట్టు నగేష్ యువసైన్యం నవ సమాజ ఫెడరేషన్ వ్యవస్థాపకులు, ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ పరిచయం సునీల్ ముదిరాజ్ జీవితానికి ఓ మలుపు. బాల్యం నుండి కష్టాలు చూసిన సునీల్ ని అన్న వలె ఆదరించి, అక్కున చేర్చి ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ బాధ్యత ని ఇచ్చి,సత్యవేడు లోనే కాదు. జిల్లా లోనే సునీల్ ముదిరాజ్ కు గుర్తింపు తెచ్చిన నీరుగట్టు నగేష్ కు నిత్యం ఋణపడి ఉంటానని ఎప్పుడూ చెప్తూనే ఉంటారు సునీల్. నీరుగట్టు నగేష్ చేసే సేవలు నచ్చి,.యువతకు తోడుగా నిలిచే గుణాన్ని చూసి,సునీల్ ఆధ్వర్యంలో సత్యవేడు నుండి ఐదు వేలపై చిలుకు అభిమానులతో నీరుగట్టు యువసైన్యం ఏర్పడింది. ఇందులో ముఖ్య పాత్ర పోషిస్తున్న బెల్లపోలు సునీల్ ముదిరాజ్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని ఆశిద్దాం.

**గ్రామం నుండి రాజధాని వరకు**

దేశ చరిత్రలో ఎందరో మహానుభావులు మేధావులు అందరూ ఎన్నో కష్టాలు పడి, ఎన్నో అవమానాలు చూసి, ఆటంకాలు ఎదుర్కొని, గొప్ప స్థాయికి చేరుకుంటారు. బంధువులు కూడా పట్టించుకోని పరిస్థితి లో అన్నీ భరించి, అనుభవం చూసి, గ్రామం నుండి దేశ రాజధాని వరకు ప్రయాణించారు బెల్లపోలు సునీల్ ముదిరాజ్. తన తండ్రి మరణం తర్వాత గ్రామం లో ఆదుకునే వారు లేరు.

భరోసా ఇచ్చే వాళ్ళు కరువయ్యారు. అలాంటి సమయంలో బాల నాగాలమ్మ ఆశీస్సులతో, ఛైర్పర్సన్ రేవతమ్మ ఆశీస్సులతో ఎంతగానో సహాయం చేసి రక్త సంబంధమే కాదని మాట్లాడిన సమయం లో ఎంతగానో సహాయం చేసి బాధపడకు అని దైర్యం ఇచ్చిన మహా తల్లి రేవతమ్మ కు ఎన్నడూ కృతజ్ఞతలు చెప్తూనే ఉంటారు సునీల్ ముదిరాజ్. విద్యార్థి తప్పు చేసినా, నిజాయితీ గా ఉన్నా, గురువుదే బాధ్యత. అలా పరిచయం కొన్నాళ్ళు అయినా దేవుని తో సమానం గా చూసే వ్యక్తి నీరుగట్టు నగేష్ కేవలం గ్రామంలోనే కాదు దేశం లో కూడా అభిమానులు సొంతం చేసుకున్నారు నీరుగట్టు నగేష్. నవసమాజ ఫెడరేషన్ ద్వారా ఎందరికో న్యాయం చేసి,యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు నగేష్. ఆ నీరుగట్టు నగేష్ అడుగు జాడలలో నడుస్తూ ఎందరో యువతకి ఆదర్శం గా నిలుస్తున్నారు బెల్లపోలు సునీల్ ముదిరాజ్. ఆ తిరుమల వెంకటేశ్వరరుని ఆశీస్సులతో, సత్యవేడు సధవాలమ్మా కరుణతో సత్యవేడు లోనే కాదు జిల్లా,రాష్ట్ర స్థాయిలోనే కాకుండా దేశ చరిత్రలో బెల్లపోలు సునీల్ ముదిరాజ్ ఎంతో పేరు గాంచి, ఎంతో అభివృద్ధి లో ఉన్నారు.

నీరుగట్టు నగేష్ ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణి నాయుడు ద్వారా సన్మానం పొంది.. అటు పార్టీ లోనూ.. ఇటు యువత లోనూ మంచి గుర్తింపు సాధిస్తూ, ఎంతో మన్ననలు పొందిన బెల్లపోలు సునీల్ ముదిరాజ్ ఇంకా పేరు సాధించి గొప్ప స్థాయికి రావాలనీ ఆశిద్దాం.

## 29వ డివిజన్‌లో తల్లిపాల వారోత్సవం









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)

ఒంగోలు ప్రాజెక్టు పరిధిలో డీ సెక్టార్ 29వ డివిజన్ కొణిజేడు బస్టాండ్ నందు సూపర్వైజర్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం 1నుంచి 7వ తేదీ వరకు "తల్లిపాల వారోత్సవము"కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఈ కార్యక్రమానికి తెలుగునాడు అంగన్వాడి-డ్వాక్రా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి పాల్గొన్నారు. తల్లిపాలు యొక్క విశిష్టత, పుట్టిన బిడ్డలకు తల్లిపాలు ఎంత శ్రేష్టకరమో, ఎంత ఆరోగ్యమో అనే దానిపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క తల్లి కూడా మంచి ఆహారాన్ని తీసుకొని బిడ్డకు తల్లిపాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ ఫాతిమాభి, గుంజి విజయలక్ష్మి, బి శ్రీదేవి, పి పద్మ, కె నిరుపమ, ఎం అనురాధ, గర్భిణులు, బాలింతలు, తల్లులు, ఆయాలు, తదితరులు హాజరయ్యారు.

## కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, ఆగస్టు 3)

జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు తోట ప్రభాకర్



మండలంలోని చిత్తలూరు గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు తాళ్ల శ్రీనివాసులు ఇటీవల తాటి చెట్లు గీసి వస్తూ ప్రమాదవశాత్తు లారీ కిందపడి మరణించారు. ఆ గీత కార్మికుని కుటుంబాన్ని నెల్లూరు జిల్లా గౌడ సంఘ అధ్యక్షుడు తోట ప్రభాకర్ పరామర్శించారు. 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేసి అన్నివేళలా వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన గౌడ సంఘ అధ్యక్షుడు కోసూరి వెంకటసుబ్బయ్య (70) అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి, ఆయనకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా గౌడ సంఘ అధ్యక్షులు తోట ప్రభాకర్ మాట్లాడుతూ కోసూరు గోవిందయ్య గౌడ్ , గౌడ సంఘ వ్యవస్థాపకులని ఆయన చేసిన కృషి వల్ల ఎందరో విద్యార్థులు గీత కార్మికులుగా మారకుండా విద్యావంతులుగా మారారని, ఆయన చూపిన మార్గంలోనే తాము నడుస్తున్నమని,కష్టంలో ఉన్న ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని ఈ నెల 11వ తేదీ నెల్లూరులోని టౌన్ హాల్లో గౌడ విద్యార్థుల ప్రతిభా పురస్కారాలు అభినందన సభ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క గౌడ్ సోదరులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘ అధ్యక్షుడు తోట ప్రభాకర్ గౌడ్, తాళ్ల రాజా గౌడ్, జిల్లా గౌడ సంఘ ఉపాధ్యక్షులు నాసిన పెంచలయ్య గౌడ్, కోసూరి చిన్న గోవిందు గౌడ్, వెంపులూరు వెంకటేశ్వర్లు గౌడ్, అన్నం సుబ్బారావు గౌడ్, గ్రామ సొసైటీ ప్రెసిడెంట్ దద్దోలు శ్రీరాములు గౌడ్, తాళ్ల రామకృష్ణ గౌడ్, కల్లుగీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం తీర్పు

### మనువాద తీర్పు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోం

### సోమవారం సుప్రీం కోర్టులో రిట్ పిటిషన్ వేస్తాం

### దారా అంజయ్య

(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఆగస్టు 3)



ఆగస్టు ఒకటవ తారీఖున ఢిల్లీలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు ఇచ్చిన తీర్పును ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య అన్నారు. స్థానిక తాళ్లూరులోని అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా స్థానిక మాల మహానాడు కార్యకర్తలతో దారా అంజయ్య మోకాళ్లపై అర్ధ నగ్నంగా తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దారా మాట్లాడుతూ ఆర్టికల్ 341 ప్రకారం పార్లమెంటులో చట్టం చేయకుండా జాబితాలో మార్పులు చేసే అధికారం కేంద్రానికి కానీ సుప్రీంకోర్టుకు కానీ రాష్ట్రపతికి కానీ స్వతంత్ర అధికారాలు లేవన్నారు రాజ్యాంగానికి లోబడి మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఆర్టికల్ 341లో ప్రచురించిన షెడ్యూల్ కులాల జాబితాలో మార్పులు చేసే అధికారం రాష్ట్రా ప్రభుత్వాలకు ఉండదని జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసిందన్నారు. క్లాస్ 1లో పొందుపరచిన ఎస్సీ కులాల జాబితాను పార్లమెంటులో చట్టం ద్వారానే మార్చే అవకాశం ఉంటుం దన్నారు. దళితుల ఐక్యతను జీర్ణించుకోలేని అగ్రకుల మనువాద పార్టీలు ఎస్సీలను విభజించి పాలించాలి అనే కుట్రలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ చేశారన్నారు. ఇప్పుడు వర్గీకరణ రేపు పూర్తిగా రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్ర జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ ఫోర్స్ చుక్కా నాని, పులుగు కుమార్, అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి బి.సురేష్, అంబేద్కర్ వాణిజ్య విభాగం కార్యదర్శి పుల్లి కోటేష్, అంబేద్కర్ వాది బంటుపల్లి ప్రకాశం, పులుగు చిన్న మోషె, ఆదాము, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ తమీమ్ అన్సారియాని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ మాగుంట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)

ఒంగోలులోని ప్రకాశం భవనంలో శనివారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు, అభివృద్ధి పనుల గురుంచి కలెక్టర్‌తో చర్చించారు.



## రేషన్ పంపిణీ పారదర్శకంగా సాగాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 3)

రేషన్ పంపిణీలో అవకతవకులు జరిగితే కఠిన చర్యలు తప్పవని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి పట్టణంలోని ఉప్పు రోడ్డులో మొబైల్ వాహనం ద్వారా సరఫరా అవుతున్న రేషన్ పంపిణీనీ కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ పంపిణీ సక్రమంగా జరుగుతుందా? రేషన్ ఇవ్వకుండా వాటికి బదులు నగదు ఇస్తున్నారా? అనే విషయాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు రేషన్ పంపిణీ చేస్తుందని, రేషన్ పంపిణీ చేసే ఎండియు ఆపరేటర్లు పారదర్శకంగా రేషన్ పంపిణీ చేయాలన్నారు. లబ్ధిదారులకు రేషన్ ఇవ్వకుండా వాటి బదులు నగదు ఇస్తున్నారని ఫిర్యాదులు వచ్చినా, పంపిణీలో అవకతవకలకు పాల్పడినా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాఖ పరమైన చర్యలు తీసుకునేలా చేస్తామని హెచ్చరించారు. ఎండియు ఆపరేటర్లు బాధ్యతతో పనిచేయాలని ఆయన సూచించారు.

## పంచాయతీ వార్డు మెంబర్ అంకమ్మకు నివాళులర్పించిన వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 3)

మండలంలోని గురువాజీపేట పంచాయతీ వైసీపీ వార్డు మెంబర్ కుమ్మరికుంట అంకమ్మ శనివారం అకాలమరణం చెందారు. విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. దేవుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కస్తూరి రెడ్డి, గ్రామ సర్పంచ్ కుమ్మరకుంట సౌందర్య రవి, ఎంపిటిసి మాలకొండయ్య, వీర నాగిరెడ్డి, వంగపాడు సర్పంచ్ తిరుపతయ్య, కృష్ణాపురం సర్పంచ్ వెంకటరెడ్డి, జమ్మలమడుగు సర్పంచ్ కొండయ్య, రైతు అధ్యక్షులు సిద్ధారెడ్డి, వంగపాడు మాజీ ఎంపీటీసీ పేతురు, వైసీపీ నాయకులు దాదిరెడ్డి మాలకొండారెడ్డి, గోబ్బిల్ల శ్రీను, రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డీప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలు అందజేత





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 3)

నెల్లూరు డివిజనల్ అటవీ శాఖ వన విభాగంలో అధికారులకు డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చిత్రపటాలను జనసేన నాయకులు గునుకుల కిషోర్ తదితరులు అందజేశారు.

## ఎమ్మెల్యే కందులను మర్యదపూర్వకంగా కలిసిన తర్లుపాడు తహసీల్దార్ బి జయవర్ధన్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, ఆగస్టు 3)



తర్లుపాడు తహసీల్దార్‌గా బి జయవర్ధన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మార్కాపురంలోని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## సిసి రోడ్లు, కల్వర్టు పనులకు శంకుస్థాపన





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 3)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్, శ్రామిక నగర్‌లో షుమారు 33 లక్షల రూపాయల నిధులతో సి.సి. రోడ్లు, కల్వర్టు పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సామాన్య కుటుంబాలు, పేద కుటుంబాలు అధికంగా నివసించే ప్రాంతాల్లో కనీస వసతుల కోసం ప్రత్యేక దృష్టి సారించినట్లు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఒక జాతరలా సాగుతున్నాయని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంలో ఇప్పటి వరకు చేసినదానికంటే మరో పదింతలు అదనంగా చేయవలసిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమం లో క్లస్టర్ ఇన్చార్జి మాన్నేపల్లి రఘు , మాజీ ఏఎంసీ చైర్మన్ కూకటి హరిబాబు , అత్తివరపు యనదయ్య , అషిక్ అలి ఖాన్ , బత్తల కృష్ణ ,పల్నాటి మస్తాన్ నాయుడు , షేక్ జమీర్, షేక్ అస్లాం, విఘ్నేశ్వర రావు , ఓబుల రాజు , శేషయ్య , పెంచలయ్య , మున్న భాయ్ , షేక్ ఖాజా, బంగారు రావణయ్య, వెంకయ్య , నాగరాజు , కూకటి వేణు , కూకటి రాజేష్ , విజయ్ రెడ్డి , తురక కృష్ణ , అజయ్ , సురేష్ , ప్రసాద్ నాయుడు , గంగాధర్ , మహేష్ , మస్తాన్, సురేష్ , మనోహర్ ,లక్ష్మణ్, అయ్యప్ప, డిల్లీ, మస్తనయ్య, గౌస్ భాష , మస్తాన్ వలీ , ఖాజా , బాబు ,యస్థని , కట్ట రావనయ్య , గోరే భాయ్ , ఖాదర్ భాష , రఫీ కిరణ్ , అభిధ సుల్తానా , విజయమ్మ , గుల్జార్ బేగం ,రుక్మిణి , లత , షేక్ అరిఫా, నక్క రాజేశ్వరమ్మ , వసంతమ్మ , పద్మమ్మ , లావణ్య, జనసేనా నాయకులు కరీమ్ , శ్రీను , రాజా , రాము , కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి తాగునీరందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 3)

ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జె పంగులూరు మండలంలోని ముప్పవరంలోని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులతో శనివారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పారదర్శకమైన పాలన అందించి ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాల్లో సుపరిపాలన అందించేందుకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు, ప్రజలు పలు సమస్యల్ని మంత్రి దృష్టికి తీసుకురావడంతో పరిష్కారం దిశగా సంబంధిత అధికారులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం అప్పుల పాలు అయిపోయిందన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించకుండా రుషికొండ ప్యాలెస్ లాంటి ఎవరికి ఉపయోగపడని నిర్మాణాలకు వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఈ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. సాగర్ కాలువలు ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రితో కలిసి చర్చించి సాగర్ జలాలను విడుదల చేసేలా చర్యలు చేపడతామన్నారు. శ్రీశైలం జలాశయానికి వరద నీరు చేరటంతో విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా ఉందని తద్వారా రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ అందించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజా కాంక్షలకు అనుగుణంగా పనిచేసే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. ప్రజలకు యుద్ధ ప్రాతిపదికన సాగు,తాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డీకేడబ్ల్యూ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థినులు

### రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి








(షణ్ముఖ వెలుగు, వింజమూరు, ఆగస్టు 3)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని డీకేడబ్ల్యూ కళాశాలలో విద్యార్థినులకు నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, బాగ్స్‌లను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ నగర మేయర్ నందిమండలం భానుశ్రీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు పంపిణీ చేశారు. డీకేడబ్ల్యూ కళాశాలలో చదుకున్న పూర్వ విద్యార్థినుల్లారా దేశ విదేశాల్లో స్థిర నివాసం ఏర్పరచుకొని ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్న డీకేడబ్ల్యూ కళాశాల పూర్వ విద్యార్థినుల్లారా ఈ కళాశాల అభివృద్ధికి సహకరించాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు. కన్నతల్లి పాదాలకు నమస్కారం చేయడం అలవాటు చేసుకోవాలని విద్యార్థినులకు ఎమ్మెల్యే సూచించారు. డీకేడబ్ల్యూ కళాశాల అభివృద్ధికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పూర్తిగా సహకరిస్తున్నారు. డీకేడబ్ల్యూ కళాశాల అభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో పాటు పూర్వ విద్యార్థినుల సహకారం అవసరమని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.

## జీవిత బీమా, ఆరోగ్య బీమా పై జీఎస్టీని రద్దు చేయాలి

### ఒంగోలు ఎంపీ మాగుంటకు వినతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)

జీవిత బీమా, ఆరోగ్య బీమా పై విధిస్తున్న జీఎస్టీని రద్దు చేయాలని కోరుతూ ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీఐవోయు), ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐసీఈయు) ఆధ్వర్యంలో శనివారం ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రజలు తమ కుటుంబ రక్షణ కోసం, ఆర్థిక భద్రత కోసం జీవిత బీమా మరియు ఆరోగ్య బీమాను తీసుకుంటున్నారని, వాస్తవంగా ప్రభుత్వం వీటిని ఉచితంగా ప్రజలకు అందించాలన్నారు. ప్రభుత్వం నుండి తమకు సహకారం లేకపోవడంతో ప్రజలే తమ భద్రత కోసం జీవిత బీమాను, ఆరోగ్య బీమాను తీసుకుంటున్నారన్నారు. ఇన్సూరెన్స్ పట్ల అవగాహనతో స్వచ్ఛందంగా తీసుకుంటున్న వారిని ప్రభుత్వం అభినందించాల్సింది పోయి వారిపైన 18 శాతం జీఎస్టీ ని వసూలు చేయడం దారుణమైన విషయం అన్నారు. మరోవైపు ఈ సంవత్సరం బడ్జెట్ లో ఆరోగ్య బీమాకు సెక్షన్80(డీ) ద్వారా ఇచ్చే పన్ను రాయితీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం సరైంది కాదని అన్నారు. అదేవిధంగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందిస్తూ, ప్రభుత్వ పథకాలకు పెట్టుబడి రూపంలో నిధులను అందిస్తున్న ఎల్ఐసిని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన ఇన్సూరెన్స్ బిల్లును తీసుకువస్తుంది అన్నారు. ఐ ఆర్ డి ఏ ఐ కూడా బీమా నిబంధనల్లో



మార్పులు చేసి ఉద్యోగులు, ఏజెంట్లు వృత్తిని దెబ్బతీసే పని చేస్తుందన్నారు. వీటన్నిటిని పార్లమెంట్లో ప్రస్తావించి, జీఎస్టీని రద్దు చేసి ప్రజలపై భారాన్ని తగ్గించాలని, ఎల్ఐసి సంస్థను కాపాడేందుకు, ఉద్యోగులు ఏజెంట్లకు రక్షణ కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీఏవోఐ ఒంగోలు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం వెంకటేశ్వర్లు, సిహెచ్ వి సుబ్బారెడ్డి, నాయకులు కె బాలచంద్రం, బి వెంకటరావు, ఎం సుబ్బారావు, ఆర్ శ్రీనివాసరావు, సిహెచ్ నరసింహారావు, బి వి రమణయ్య, ఐసీఈయు ఒంగోలు యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు బి కేశవరావు, పి శ్రీనివాసరావు, నాయకులు టి కోటేశ్వరరావు, ఎస్ వి మల్లికార్జున రావు, డి విద్యాధర్, పి కోటేశ్వరరావు, పి శ్రీనివాసరావు, సిహెచ్ వి ప్రసాద్, టి ఎం శరత్‌చంద్ర, జి ప్రసాద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం







(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 3)

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి గిరిజన కాలనిలో రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో గిరిజనులకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి కె. భరత్ చంద్ర మాట్లాడుతూ నల్సా పథకం ప్రొటక్షన్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ట్రైబల్ రైట్స్ లో భాగంగా గిరిజన ప్రాంతాలలో పేదలకు వైద్య సేవలు అందించేందుకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని అందరు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. దీర్ఘకాలిక సీజనల్ వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు అవగాహన కలిగించారు.అనంతరం వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాన్ని డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ సృజన,కమ్యూనిటీ వైద్య శాల మెడికల్ సూపర్డెంట్ షేక్ అబ్దుల్ కాలం ప్రత్యేకంగా పరివేక్షించారు.ప్రతి నిత్యం క్యాంపులో ఏర్పాట్లు,పరీక్షలు, మందులు పంపిణీ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటూ క్యాంపు విజయవంతానికి కృషి చేశారు.వైద్య శిబిరంలో పలు వ్యాధులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు అందజేశారు. బీపీ,షుగర్,ఈసీజీ,కిడ్నీ, లివర్ పరీక్షలు నిర్వహించారు.వైద్య నిపుణుల పర్యవేక్షణలో 248 మందికి వైద్య శిబిరంలో వైద్య సేవలు అందజేశారు. కార్యక్రమంలో కనిగిరి డిఎస్పీ రత్నాకరం రామరాజు, మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సారెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పాశం పిచ్చయ్య,న్యాయవాది షేక్ సుమైర్, వైద్యాధికారులు డాక్టర్ ప్రియర్ష నందా, డాక్టర్ ఫణి, డాక్టర్ ఆయెషా, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కో ఆర్డినేటర్ పి నవకుమార్, ఐసిడిఎస్ సూపరవైజర్ మల్లేశ్వరి, డిపిఎంఓ కె ప్రసాద్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏకేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు

### యూనివర్శిటీ స్థితిగతులను కలెక్టర్‌కు వివరించిన రిజిస్ట్రార్

### సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తమీం అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని విద్యార్థుల సౌకర్యార్థం గత ఒకటిన్నర సంవత్సర కాలం క్రితం ఏర్పాటు చేసిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రస్తుత స్థితిగతులను ఏకేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు శనివారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి వివరించారు. స్థానిక ప్రకాశం భవనం లోని కలెక్టర్ ఛాంబర్ నందు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మర్యాద పూర్వకంగా కలెక్టర్ అన్సారియాను కలుసుకొని పలు అంశాలపై మాట్లాడారు. యూనివర్శిటీ లో ఉన్న సమస్యలను ఆమెకు పూర్తి స్థాయిలో వివరించారు. ప్రస్తుతం విశ్వ విద్యాలయంలో శాశ్వత ప్రాతిపదికన పూర్తి స్థాయిలో బోధన, బోధనేతర సిబ్బంది లేకపోవడంతో పలు సమస్యలు ఎదురవుతున్నాయని వివరించారు. అంతే కాకుండా గత కొంత కాలం నుంచి విశ్వ విద్యాలయం నిర్వహణ, అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడం వల్ల యూనివర్శిటీ ఆర్థిక పరిస్థితులు ఏమాత్రం బాగోలేదని ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు చేసిన విజ్ఞప్తులను మానవతా దృక్పథంతో ఉన్నటువంటి కలెక్టర్ తమీం అన్సారియా స్పందించి, ప్రస్తుతం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ స్థితి గతుల గురించి త్వరలోనే జరుగనున్న సమావేశంలో ఉన్నతా ధికారులకు తెలియ జేయడం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా ఏ.కే.యూ.అభివృద్ధికి తాము కూడా సహాయ ,సహకారాలను అందిస్తామని చెప్పారు.

## వృథాగా సాగర్ నీళ్లు పట్టించుకోని అధికారులు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌చార్జి, ఆగస్టు 3)

పుల్లలచెరువు మండలంలోని ముదుకుల సమ్మర్ స్టోరేజ్ ద్వారా వచ్చే నీళ్లు ఎక్కడికక్కడ వృథాగా పోతున్నాయి. గత వారం రోజుల నుంచి చాపలమడుగు నాయుడుపాలెం మధ్యలో పైపులు లీకై వృథాగా పోతున్నాయి. మరమ్మత్తులు చేయాల్సిన అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అసలే గ్రామాల్లో మంచినీటి బోర్లు అడుగంటి గ్రామాల్లో నీళ్లు లేక ప్రజలు అల్లాడుతుంటే పది రోజులకోసారి వచ్చే సాగర్ నీళ్లు ఎక్కడబడితే అక్కడ నీళ్లు వృథాగా పోయి గ్రామాలకి నీళు సరఫరా జరగడం లేదు. సంబంధించిన అధికారులు స్పందించి గ్రామాల్లోని మరమ్మతులకు గురైన నీటి కొళాయిలు బిగించి ప్రజలకు నీరు ఇవ్వాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## 100 అడుగుల జాతీయ జెండాతో కావలికి ప్రత్యేక గుర్తింపు

### ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 3)

100 అడుగుల జాతీయ జెండాతో మహనీయుల చిత్రపటాలతో కావలికి ప్రత్యేక గుర్తింపు రానుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరిలో జాతీయభావం పెంపొందేలా కావలి పట్టణంలోని ఎంఎం బేకరీ సెంటర్‌లో అన్న క్యాంటిన్ ఎదురుగా నిర్మాణం చేపడుతున్న 100 అడుగుల జాతీయ పతాకంకు సంబంధించిన పనులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. కావలి పట్టణానికి ఒక ఐకానిక్ ఉండేలా ఎమ్మెల్యే సొంత నిధులతో, స్వీయ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపడుతున్నారు. పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కు తగు సూచనలు చేశారు. డిజైన్ ప్రకారం త్వరితగతిన పనులు చేపట్టి ఆగష్టు 15న ప్రారంభం అయ్యేలా చూడాలని తెలిపారు.

## ఏన్డీఏ కూటమి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 3)

మాచర్ల ఎమ్మెల్యే ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో డ్వాక్రా సంఘాలు, ఆర్‌పీలతో సమావేశం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు మాట్లాడుతూ ఏన్డీఏ కూటమి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తోందని, డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళా సాధికారతకు బాటలు వేసిన వ్యక్తి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అలానే కూటమి ప్రభుత్వంలో మహిళల అభ్యున్నతికి చంద్రబాబు నాయుడు తల్లికి వందనం, మహాశక్తి, దీపం పథకం, ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను రూపకల్పన చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమర దుర్గారావు, మాచర్ల పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు,మున్సిపల్ అధికారులు సుబ్బారావు, రాజశేఖర్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ
# వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


# ప్రభుత్వ పాఠశాలలు మూతబడుతున్నాయి

## జాతీయ విద్యావిధానంపై చర్చ












(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)
ఎస్‌టిఎఫ్‌ఐ (స్కూల్ టీచర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఢిల్లీకి సమీపంలోని ఫరీదాబాద్‌లోని ఎస్‌టిఎఫ్‌ఐ నూతన బిల్డింగ్ ఇనాగరేషన్, ఎడ్యుకేషన్ సెమినార్ ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ అధ్యక్షులు సిహెచ్ హరికృష్ణ అధ్యక్షతన జరిగింది. ఎస్‌టిఎఫ్‌ఐ నూతన బిల్డింగ్ ఇనాగురెషన్లో నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కిసాన్ సభ, మెంబర్ ఆఫ్ పార్లమెంట్ అయిన అమ్రా రామ్ ప్రారంభించారు. అనంతరం జాతీయస్థాయిలో ఎడ్యుకేషన్ సెమినార్‌ను ఎస్‌టిఎఫ్‌ఐ ప్రధాన కార్యదర్శి సిఎం భారతి చర్చ పత్రాన్ని ప్రారంభించారు. జేఎన్టీయూ ప్రొఫెసర్ నందిత నారాయణ ,ఐద్వా జాతీయ జాయింట్ సెక్రెటరీ అర్చన , ప్రసాద్ నూతన జాతీయ విద్యా విధానం 2020 మీద చర్చించారు. ఈ నూతన జాతీయ విద్యా విధానం వలన ప్రభుత్వ పాఠశాలలో మూతపడుతున్నాయని రెగ్యులర్ ప్రభుత్వ ఉపాధ్యా యులు నియమించకుండా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టెంపరరీ ఉపాధ్యాయులను నియమిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం మత ప్రాతిపదికన కమ్మినలైజేషన్ ఎడ్యుకేషన్ తీసుకువస్తుందని, దీనివలన భారతదేశంలో లౌకిక ప్రజాస్వామ్య తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని అన్నారు. ప్రపంచ బ్యాంకు అనుగుణంగా ఉద్యోగ నియమాకాలు జరుగుతున్నాయని ఉద్యోగులు 30 సంవత్సరాలు సర్వీస్ చేసినప్పటికీ వారికి సామాజిక భద్రత గల పెన్షన్ పథకం లేకుండా చేశారని , అదే విధంగా ప్రభుత్వ స్కూల్స్ లోని సిలబస్ లోని లౌకిక పాఠ్యాంశాలను తొలగిస్తున్నారని, దీనివల్ల భారత దేశంలో అతి పెద్ద ప్రజాస్వామ్యమైన భారత రాజ్యాంగం తీవ్ర ప్రమాదంలో పొంచి ఉందని అన్నారు. పై జాతీయస్థాయిలోని ఎడ్యుకేషన్ సెమినార్‌లో మన ప్రకాశం జిల్లా నుంచి యూటీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా సహాధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.రాము పాల్గొన్నారు. ఎస్ టి ఎఫ్ ఐ ఎడ్యుకేషన్ సెమినార్‌లో భారత దేశంలోని 19 రాష్ట్రాల నుంచి 150 ప్రతినిధులు పాల్గొన్నారు. ఎడ్యుకేషన్ విధానాన్ని, విద్యార్థుల సమస్యల మీద ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల మీద సర్వీస్ మేటర్, సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, లేని పక్షంలో జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాలలో ఉద్యమాన్ని భారీ ఎత్తున చేస్తామని తెలిపారు.

## శ్రీరామ్ హాస్పిటల్‌కు నాణ్యతా ప్రమాణాల ఎన్ఏబీహెచ్ అక్రిడిటేషన్

PATIENT SAFETY & QUALITY OF CARE
NABH
(ENTRY LEVEL)
PRE ACCREDITED




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)
రోగులకు అందించే సేవలలో భద్రత , నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నందుకు గాను భారత జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ ( క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) వారి నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు ఫర్ హాస్పిటల్స్, హెల్త్ కేర్ ప్రొవైడర్స్ చే ఒంగోలులోని మన శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు ఎన్ఏబీహెచ్ అక్రిడిటేషన్ అందించడం జరిగింది. దీనివలన రోగులకు మరింత మెరుగైన , ఖచ్చితమైన, నాణ్యమైన మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడానికి వీలవుతుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో హాస్పిటల్స్ కు ప్రామాణికంగా పరిగణించే ఈ ఎన్ఏబీహెచ్ అక్రిడిటేషన్ మన శ్రీరామ్ హాస్పిటల్ కి రావడం పట్ల డాక్టర్ చాపల వంశీ కృష్ణ, శాంత కుమారిలను అభినందించారు.

## ఘనంగా ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, ఆగస్టు 3)
తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం కల్లూరు గ్రామ పంచాయతీలో అంగనవాడీ-2 స్కూల్లో తల్లి పాలు బిడ్డకు శ్రేష్టమని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు పట్టించాలని సూపర్వైజర్ అంకమ్మ కల్లూరు సచివాలయం పరిధిలో ఉన్న స్టాఫ్ అంగనవాడి ఎంఎల్ హెచ్ పి భాగ్యలక్ష్మి ఆశ వర్కర్ పి.రేవతి సూచించారు. తల్లిపాలు వారోత్సవాలు శనివారం కల్లూరు మానేరు శ్రీధన మళ్ళీ కెపివి కండ్రిగ అంగన్‌వాడీ కేంద్రాలు కలిసి కల్లూరు అంగన్వాడీ 2 స్కూల్లో సామూహికంగా నిర్వహించారు. పిల్లల్లో శక్తిని పెంచడంలో తల్లి పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో సహాయకులు, గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)
బండారు మదన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నా క్యాంటీన్ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండారు మదన్ ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణంలోని కొత్తపట్నం బస్టాండ్ వద్ద గల అన్నా క్యాంటీన్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు తెలుగుదేశం పార్టీ నాయకులు స్వయంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్న క్యాంటీన్ల నిర్వహణ జరుగుతుందని అన్నారు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సహాయ, సహకారాలతో ఒంగోలు పట్టణంలో అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని తెలియజేశారు. పేదవాడి ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు, దాతలు ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమం చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దాచర్ల వెంకటరమణయ్య, సంద్రపాటి వర్ద్ వర్త్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎద్దు శశికాంత్ భూషణ్, కపిల్ భాష, బోను దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## ఏకేయూ రెండో సెమిస్టర్ డిగ్రీ ఫలితాలు విడుదల

### ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించిన విసి, సిఈ, ఏసిఈ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 3)
ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం పరిధిలో ఉన్న 88 డిగ్రీ కళాశాలల్లో చదువు తున్న విద్యార్థులకు ఏప్రిల్ 22 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించిన రెండో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఏకేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి శనివారం లాంఛనంగా విడుదల చేశారు. ఆయా కళాశాలల నుంచి మొత్తం 7224 మంది విద్యార్థులు పరీక్షలు ఫీజు చెల్లించగా, 6377 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 2966 మంది విద్యార్థులు 46.51 శాతం మేరకు ఉత్తీర్ణత సాధించినట్లు విసి ప్రొఫెసర్ మూర్తి విలేఖరులకు తెలిపారు. బి.ఏ హానర్స్ విభాగంలో మొత్తం 355 మందికి 208 మంది, బి.కాం కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగంలో 2359 మందికి 1008 మంది, బి.కాం.జనరల్ విభాగంలో 89 మందికి.32 మంది, బి.వొకేషనల్ విభాగంలో 33 మందికి 22 మంది, బి.ఎస్సీ హనర్స్ విభాగంలో 2636 మందికి 1275 మంది, బి.బి.ఏ.విభాగంలో 66 మందికి 29 మంది, బి.సి.ఏ.విభాగంలో 839 మందికి 392.మంది విద్యార్థులు పాసైనట్లు ఏ.కే.యూ.. అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ బి. పద్మజ తెలిపారు. ఫలితాలను యూనివర్శిటీ రిజల్ట్స్ లింకు ద్వారా తెలుసుకో వచ్చునని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వి.సి.ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం రెండో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విడుదల చేయడం జరిగిందని చెప్పారు. భవిష్యత్ లో విద్యార్థులు ఇంకా మంచి ఫలితాలను సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సి.ఈ. డాక్టర్ కె.వి.ఎన్. రాజు, ఏ.సి.ఈ. డాక్టర్ బి. పద్మజ,పరీక్షల విభాగం పర్యవేక్షకులు శివరామయ్యతో బాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు వి.సి. ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి, ఏ.సి.ఈ. డాక్టర్ బి పద్మజ, తదితరులు హృదయ పూర్వకంగా అభినందనలు తెలిపారు.

## నాయుడు రఘురామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన రూరల్ వైసీపీ ఇన్చార్జ్ ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 3)
నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 12వ డివిజన్‌లోని వావిలేటిపాడు గ్రామానికి చెందిన నాయుడు రఘురామిరెడ్డి కుటుంబ సభ్యులను నెల్లూరు రూరల్ వైసీపీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. శనివారం సాయంత్రం ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వావిలేటిపాడులోని నాయుడు రఘురామిరెడ్డి నివాసం చేరుకుని ఇటీవల అనారోగ్యంతో మరణించిన నాయుడు రఘురామిరెడ్డి సతీమణి నాయుడు హైమావతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయుడు రఘురామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, హేమావతమ్మ మరణాన్ని గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నాయుడు రఘురామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, మొయినుద్దీన్, నాగ శ్రీనివాసులు రెడ్డి, బెల్లంకొండ వెంకయ్య, షేక్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

## కావలిలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు

(షణ్ముఖ వెలుగు, కావలి, ఆగస్టు 3)
జనసేన వీర మహిళ కవిత ఆధ్వర్యంలో కావలి ప్రభుత్వ హాస్పటల్ ముందు,కావలి మెయిన్ రోడ్ నందు వీర మహిళ కవిత గత 5రోజుల నుండి జనసేన పార్టీ క్రియాశీలక నమోదు డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీలో వీర మహిళలకు ప్రత్యేక గౌరవం ఉంది. 100 సభ్యత్వాలు దాటిన కవిత 500 సభ్యత్వాలు నమోదు చేయాలన్నారు. గత సంవత్సరం కావాలని నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వాలు మూడింతలు రెట్టింపు అయ్యాయని, ప్రతి నియోజకవర్గంలో 5000 సభ్యత్వాలు ఉండాలని, జిల్లా పర్యవేక్షకులు వేముల పాటు అజయ్ సూచనలతో సభ్యత్వ నమోదు గురించి అవగాహన కల్పించి మైలురాయి దాటాలన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల సభ్యులను కలిగి ఉందని మద్దతుదారులకు అవగాహన కల్పించి జనసేన పార్టీ క్రియా సభ్యులుగా చేర్చవలసిన బాధ్యత జనసేన వీర మహిళలు, నాయకులు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు గునుకుల కిషోర్,వెంకట సుబ్బయ్య,నూనె మల్లికార్జున యాదవ్, జమీర్,నాగరత్నం,శాంతి కల, హసీనా తదితర వీర మహిళలు, కావలి పట్టణ నాయకులు పాల్గొన్నారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com